# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 160 | ఆదివారం 08 -06 -2025 | పేజీలు : 12 | వెల - 3


# ఆప్కోలో అవినీతి ట్యాగ్‌లు

బిల్లులు లేకుండా ఖరీదైన చీరల విక్రయం

వాటి ధరల ట్యాగ్‌లు బయట నుంచి తెచ్చిన చవక చీరలకు..

స్టాకు రికార్డుల్లో తేడా రాకుండా మతలబు

రికార్డుల ప్రకారం స్టాకు విలువ రూ. 100 కోట్లు

నిజానికి ఉన్నది రూ. 30 కోట్ల విలువైన స్టాకే

వైసీపీ హయాంలో మొదలై ఇప్పటికీ కొనసాగుతున్న దోపిడీ

తక్షణమే విజిలెన్స్‌తో ఆడిట్ చేయించాలంటున్న

చేనేత సంఘాలు ముఖ్యమంత్రి- చంద్రబాబుకు వరుస లేఖలు

2లో




## ఓ అధికారి నేతృత్వంలోనే విచ్చలవిడిగా అవినీతి

ఉదర్‌కా మాల్ ఇదర్.. ఇదర్‌కా మాల్ ఉదర్.. ఓ సినిమాలో ఈ డైలాగ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘం(ఆప్కో)లో తాజాగా బయటపడ్డ అవినీతికి 'అతికినట్లే' సరిపోతుంది. కొత్తపుంతలు తొక్కిన ఈ అవినీతిని చూస్తే ఔరా! అని పించకమానదు. నూలు పోగులు పేర్చి అందమైన వస్త్రాన్ని తీర్చిదిద్దే నేతన్నలకు అండగా నిలవాల్సిన ఆప్కోలో ధరల ట్యాగ్‌ల మాయాజాలం ఒకటి వెలుగుచూసింది. ఖరీదైన చేనేత చీరలను బిల్లులు లేకుండా విక్రయించేసి.. ఆ చీరల స్థానంలో తక్కువ ధర చీరలు తెచ్చిపెట్టి వాటికి అమ్మేసిన చీరల ట్యాగ్‌లు అతికించేసి కోట్లాది రూపాయలు నొక్కేశారు. వైసీపీ హయాంలో మొదలైన ఈ అవినీతి బాగోతం.. ఇప్పటికీ కొనసాగుతోంది. రాష్ట్రంలోని ఆప్కో షోరూమ్‌లు, డిపోల్లో మొత్తం రూ. 100 కోట్ల విలువైన చీరలు ఉన్నట్లు రికార్డుల్లో చూపిస్తుంటే వాటి అసలు ధర రూ. 30 కోట్లకు మించి ఉండదని చేనేత సహకార సంఘాలు ముఖ్యమంత్రికి రాసిన వరుస లేఖల్లో పేర్కొన్నాయి. తక్షణమే విజిలెన్స్‌ను రంగంలోకి దించి ఆడిట్ చేయిస్తే వెయ్యి రూపాయల విలువైన చీరపై పదకొండు వేల రూపాయల ట్యాగ్ కనిపిస్తుందని చెబుతున్నాయి. ఆప్కోలో 'మూర్తీ'భవించిన అవినీతిలా వెలిగే ఓ అధికారి కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో సకల శాఖల మంత్రిగా ప్రసిద్ధుడైన నేత అండదండలతో అప్పట్లో రెచ్చిపోయిన ఆ అధికారి ప్రస్తుత ప్రభుత్వంలో తనకు ఓ ప్రజాప్రతినిధి నుంచి సంపూర? మద్దతు ఉందని చెప్పుకుంటున్నారు. తనను అన్నా అని పిలిచే ఒక మంత్రి పేరు చెబుతూ.. 'అన్నీ మినిస్టరే చూసుకుంటానని చెప్పారు.. నాకేమీ కాదు' అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

-మిగతా2లో



## నారాయణ విద్యార్థులకు సీఎం అభినందనలు

జేఈఈ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విజయవాడ నారాయణ కళాశాల విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10వ ర్యాంకు సాధించిన వడ్లమూడి లోకేశ్, 51వ ర్యాంకు సాధించిన భానుచరణ్ రెడ్డి, 82వ ర్యాంకు సాధించిన తోరాటి భరధ్వాజ్, 98వ ర్యాంకు సాధించిన జస్వంత్ వెంకట రఘువీర్‌ను, వారి తల్లిదండ్రులను ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఐఐటీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలో ప్రవేశం సాధించడం సామాన్య విషయం కాదని, ఇంతటి ప్రతిభావంతులైన విద్యార్థులు మరిన్ని నూతన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జన్మభూమితో పాటు రెండు తెలుగు రాష్ట్రాల ఉన్నతికి పాటుపడాలని కోరారు. టాప్ ర్యాంకుల సాధనకు విజయ సారథ్యం వహించిన నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు సింధూర నారాయణ, శరణి నారాయణను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. మరెందరో విజేతలను ఆవిష్కరించాలని సూచించారు.

## ఏపీ చరిత్రలో తొలిసారిగా... ఒకేసారి 4,851 మందికి ప్రమోషన్లు



## తల్లిదండ్రులకు జూన్ జాటం



మధ్యతరగతి కుటుంబాల్లో గుబులు

ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల మోత

పెరిగిన బ్యాగులు, పుస్తకాల ధరలు

విద్యార్థుల తల్లిదండ్రులపై రూ.లక్షల్లో భారం

ఏటికేడు అధికమవుతున్న ఖర్చులు



## ఈగల్ ఆన్ డ్యూటీ..!

రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నేరాలను ఎదుర్కొవడానికి మాదకద్రవ్యాల నిరోధక విభాగం ఈగల్ (ఎలైట్ యాంటి-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)ను ప్రారంభించింది. గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని నిరోధించేందుకు 'ఈగల్' పనిచేస్తోంది. దీన్ని కాల్ సెంటర్ 24గంటలు అందుబాటులో ఉంటుంది. **మాదక ద్రవ్యాల నిరోధక విభాగమే..** ఈగల్ అంటే మాదక ద్రవ్యాల నేరాలను ఎదుర్కొనేందుకు మాదక ద్రవ్యాల నిరోధక విభాగమే ఈగల్. సోషల్ మీడియా

డ్రగ్స్, గంజాయి వాడకంపై ప్రత్యేక దృష్టి

సోషల్ మీడియా పర్యవేక్షణ

డార్క్ వెబ్‌పై నిఘా

ఆన్‌లైన్‌లో జరిగే డ్రగ్స్ విక్రయాల గుర్తింపు

స్మగ్లర్ల ప్రొఫైలింగ్, వారి ఆర్థికమూలాల విశ్లేషణ

ఉమ్మడి జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు

టోల్ ఫ్రీ నెంబర్ 1972

2లో

# ఆప్కోలో అవినీతి ట్యాగ్‌లు

**డివిజన్‌కు ఐదు లక్షలు ఇవ్వాల్సిందే..** రాష్ట్రంలో తొమ్మిది చేనేత డివిజన్లు ఉన్నాయి. వాటి నుంచి ప్రతి నెలా ఐదు లక్షల రూపాయలు ఇవ్వాల్సిందే అంటూ ఆ అధికారి ఆప్కోను పీల్చి పిప్పి చేస్తున్నారని, అందుకే ఇలాంటి అక్రమాలు జరగుతున్నాయని నేతన్నలు చెబుతున్నారు. అంత మొత్తం ఎలా ఇచ్చుకోవాలో తెలియక తలలు పట్టుకొంటున్న వారికి ధరల ట్యాగ్‌ల మార్పు సలహాలిచ్చి మరీ దోచుకొంటున్న ఆ అధికారి గురించి ముఖ్యమంత్రికి రాసిన లేఖల్లో ప్రస్తావించారు. వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలు ఏరికోరి తెచ్చుకున్న ఆయనకు మద్దతుగా నిలుస్తోన్న ప్రజా ప్రతినిధులకూ వాటా ఉందని వారు ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి విచారణకు ఆదేశిస్తే మొత్తం వ్యవహారం బయట పడి ఇటు చేనేత వర్గాలకు న్యాయం జరిగి అటు ఆప్కో నిర్వీర్యం కాకుండా నిలబడే అవకాశం ఉందని నేతన్నలు చెబుతున్నారు.

**తమిళనాడు చవక చీరలు తెచ్చి..** ఆంధ్రప్రదేశ్‌లో లక్షన్నర వరకూ చేనత మగ్గాలుంటే సుమారు 952 చేనేత సహకార సంఘాలున్నాయి. అధికారికంగా మూడున్నర లక్షల మంది చేనేత కార్మికులు మగ్గాలపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరి నుంచి చీరలు, ఇతర వస్త్రాలు సేకరించి సొసైటీలు ఆప్కోకు సరఫరా చేస్తే అక్కడ విక్రయించి నేతన్నను ఆదుకోవాలి. చేనేత కార్మికులు కష్టపడి నేస్తున్న చీరలు, వస్త్రాలు ఐదేళ్ల క్రితం వరకూ ఆప్కో బాగానే కొనుగోలు చేసింది. కరోనా సమయం(2020) నుంచి కొనుగోళ్లు తగ్గించి అప్పటికే ఉన్న స్టాకు విక్రయిస్తూ వచ్చింది. ఇక్కడే అవినీతికి తెరలేచింది. అదెలాగంటే.. ధర్మవరం, మాధవరం, వెంకటగిరి, చీరాల, మంగళగిరి, ఉప్పాడ తదితర ప్రాంతాల్లోని ఖరీదైన చీరలు బిల్లులు లేకుండా విక్రయించడం మొదలు పెట్టారు. అయితే ఆడిట్ జరిగినప్పుడు విషయం బయట పడకుండా ఉండేందుకు విక్రయించిన చీరల రేట్ల ట్యాగ్లు తక్కువ ధర చీరలకు అతికించి షోరూముల్లో స్టాకు ఉన్నట్లే చూపిస్తున్నారు. తమిళనాడులోని కొయంబత్తూరు, ఈరోడ్ నుంచి మన చేనేతల రకాలను పోలిన తక్కువ ధర చీరల్ని తీసుకొచ్చి పెట్టి అమ్మేసిన చీరల ధరల ట్యాగులు తగిలించి స్టాకు నిల్వలో ఎక్కడా తేడా రాకుండా జాగ్రత్త పడుతున్నారు. వాటిని క్షుణ?ంగా పరిశీలిస్తే అసలు గుట్టు రట్టవుతుందని, విజిలెన్స్ రంగంలోకి దిగితే ఈ అవినీతి బండారం బయటపడుతుందని చేనేత సంఘాల ప్రతినిధులు నేరుగా ముఖ్యమంత్రికి రాసిన లేఖల్లో వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో లక్షన్నర వరకూ చేనత మగ్గాలుంటే సుమారు 952 చేనేత సహకార సంఘాలున్నాయి. అధికారికంగా మూడున్నర లక్షల మంది చేనేత కార్మికులు మగ్గాలపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరి నుంచి చీరలు, ఇతర వస్త్రాలు సేకరించి సొసైటీలు ఆప్కోకు సరఫరా చేస్తే అక్కడ విక్రయించి నేతన్నను ఆదుకోవాలి. చేనేత కార్మికులు కష్టపడి నేస్తున్న చీరలు, వస్త్రాలు ఐదేళ్ల క్రితం వరకూ ఆప్కో బాగానే కొనుగోలు చేసింది. కరోనా సమయం(2020) నుంచి కొనుగోళ్లు తగ్గించి అప్పటికే ఉన్న స్టాకు విక్రయిస్తూ వచ్చింది. ఇక్కడే అవినీతికి తెరలేచింది. అదెలాగంటే.. ధర్మవరం, మాధవరం, వెంకటగిరి, చీరాల, మంగళగిరి, ఉప్పాడ తదితర ప్రాంతాల్లోని ఖరీదైన చీరలు బిల్లులు లేకుండా విక్రయించడం మొదలు పెట్టారు. అయితే ఆడిట్ జరిగినప్పుడు విషయం బయట పడకుండా ఉండేందుకు విక్రయించిన చీరల రేట్ల ట్యాగ్లు తక్కువ ధర చీరలకు అతికించి షోరూముల్లో స్టాకు ఉన్నట్లే చూపిస్తున్నారు. తమిళనాడులోని కొయంబత్తూరు, ఈరోడ్ నుంచి మన చేనేతల రకాలను పోలిన తక్కువ ధర చీరల్ని తీసుకొచ్చి పెట్టి అమ్మేసిన చీరల ధరల ట్యాగులు తగిలించి స్టాకు నిల్వలో ఎక్కడా తేడా రాకుండా జాగ్రత్త పడుతున్నారు. వాటిని క్షుణ?ంగా పరిశీలిస్తే అసలు గుట్టు రట్టవుతుందని, విజిలెన్స్ రంగంలోకి దిగితే ఈ అవినీతి బండారం బయటపడుతుందని చేనేత సంఘాల ప్రతినిధులు నేరుగా ముఖ్యమంత్రికి రాసిన లేఖల్లో వివరించారు.

## శీర్షిక: ఇప్పటికీ...



అక్కడ రాళ్ళు, ఇప్పటికీ నిశ్శబ్దంగా, యోధుల రక్త సిందూరం తో తడమబడి, గుండెల్లో దాగిన ఆవేదనను గుసగుసలాడుతూ, త్యాగాల గాథను శాశ్వతంగా ప్రతిధ్వనించెను. కొన్ని చెట్లు, తూటాల గాయాల గుండెలో, మూగగా కన్నీళ్ళతో కాలాన్ని ఆలకిస్తూ. పోరాటాల గీతాలను ఆకుల్లో దాచుకుని, జన్మజన్మల చరిత్రకు సాక్ష్యులై నిలిచెను. ఆ నేల, ఓ తల్లి ఒడి, దుఃఖరాగమై, కొండ బిడ్డల ఆర్తిని గుండెలో బిగబట్టె. రెండు హ ృదయాల సంఘర్షణ సాక్షిగా, విప్లవ జ్వాల్లలో రగిలిన రణ భూమియై. ఒకవైపు తిరుగుబాటు ఆకాశాన్ని చీల్చేను,మరోవైపు అధికార గొలుసులో బందీ అయిన ఆత్మలు.రక్తపు హోమంలో జ్వలించే ఆ గుండెలు, మౌనం లోనూ విప్లవ నినాదం గర్జించెను.ఆ నేల రగులుతుంది, రక్త గీతాల మంటలతో, పడిన దేహాల కలలు కాగడాలై రగిలెను.మౌనాన్ని చీల్చి, ఆకాశమంతా పరిమళించే, ఆ జ్వాల ఇప్పటికీ... తిరిగి రగిలే శాంతి కాంక్షగా. రాము కోలా.దెందుకూరు

# తల్లిదండ్రులకు జూన్‌జాటం

ఒంగోలులోని బాలాజీనగర్‌కు చెందిన వీరాంజనేయులు తన మనుమడిని ఫస్ట్ క్లాస్ చదివించేందుకు ఓ కార్పొరేట్ స్కూలులో అడ్మిషన్‌కు వెళ్లారు. ఫీజు, బెల్ట్, టై, పుస్తకాలు కలిపి మొత్తం రూ.35వేలు చెల్లించాలనడంతో అవాక్కయ్యారు. యూనిఫాం మాత్రం బయట తీసుకోవాలని చెప్పడంతో ఏం చేయాలో అర్థం కాలేదు. తెలిసిన వాళ్లతో చెప్పించుకుంటే రూ.3వేలు తగ్గిస్తామన్నారు. దీంతో చేసేదేమీ లేక అడ్మిషన్ రాసి వచ్చారు. నగరంలోని విజయనగర్ కాలనీలో నివసించే శ్రీనివాసరావు ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. తన ఇద్దరు పిల్లలను ఓ ప్రైవేటు స్కూలులో చదివిస్తున్నారు. కుమార్తె టెన్త్, కుమారుడు 7వ తరగతి. ఈ ఏడాది పాపకు రూ.30వేలు, బాబుకు రూ.28వేలకు ఫీజు పెంచినట్లు స్కూలు యాజమాన్యం చెప్పింది. ఆర్థిక భారమైనా స్కూలు మార్చలేక అక్కడే కొనసాగించాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టంగుటూరు మండలం కారుమంచి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు కుమారుడు ఇటీవల 10వ తరగతి మంచి మార్కులతో పాసయ్యాడు. ఇంటర్ చేర్పించడానికి ప్రైవేటు కాలేజీకి వెళ్లిన ఆయన ఫీజుల వివరాలు చూసి అవాక్కయ్యారు. డేస్కాలర్‌కు ఏడాదికి రూ.50వేలపైనే అవుతుండగా, హాస్టల్‌లో చేర్చాలంటే అన్నీ కలిపి రూ.లక్షపైనే చెప్పారు. దీంతో అమ్మో.. ఇవేమి ఫీజులు అంటూ అవాక్కయ్యాడు. సామాన్య కుటుంబాల వారు జూన్ వచ్చిందంటేనే భయపడిపోతున్నారు. అమ్మో.. అంటూ నోరెళ్లబెడుతున్నారు. నెలరోజుల వేసవి సెలవుల్లో ఆటపాటలతో ఆనందంగా గడిపిన విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతుండగా, వారి తల్లిదండ్రులు మాత్రం ఆర్థిక ఇబ్బందులను అధిగమించేది ఎలా అని ఆలోచన చేస్తున్నారు. అడ్మిషన్ నుంచి పిల్లలు తరగతి గదిలో అడుగుపెట్టేంత వరకు వారికి లెక్కల పరీక్షే. ఖర్చుల మోతే.

జూన్ నెల అనగానే పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఖర్చుల దడ పుడుతోంది. ఏటికేడు పెరుగుతున్న స్కూలు, కాలేజీ ఫీజులు, అందుకు అయ్యే ఇతర వ్యయం తలచుకుంటేనే గుండె గుభేల్‌మంటోంది. ఈనెలలో విద్యా సంస్థల పునఃప్రారంభంతో ఖర్చు తడిసి మోపెడవుతోంది. దీంతో నెలవారీ జీతాలపైనే ఆధారపడి కుటుంబాలు నెట్టుకొచ్చే మధ్యతరగతి వారు లెక్కలతో మల్లగుల్లాలు పడుతున్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఫీజులు, పుస్తకాలు, బస్సు చార్జీలు, యూనిఫాంలు, యాప్‌ల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా వసూళ్లకు దిగడంతో వారు ఆందోళన చెందుతున్నారు.

**భారీగా ఫీజులు** పాఠశాలలు ఈనెల 12 నుంచి పునఃప్రారంభం కానున్నాయి. ప్రైవేటు స్కూలు యాజమాన్యాలు ఒకటో తేదీ నుంచే అడ్మిషన్‌ల ప్రక్రియను ప్రారంభించాయి. అదేసమయంలో తల్లిదండ్రులు ఖర్చులకు భయపడాల్సిన పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా పిల్లలు స్కూలులో అడుగు పెట్టాలంటే పుస్తకాలు, నోట్‌బుక్కులతోపాటు, బ్యాగు, దానికితోడు లంచ్ బాక్స్, పెన్ను, పెన్సిల్ నోట్ బుక్స్.. ఇలా ఒకటేమిటి రకరకాలు కొనుగోలు తప్పనిసరి. గతంలో విద్యార్థులు కావలసిన పుస్తకాలు తమకిష్టమొచ్చిన చోట కొనుక్కునేవారు. అయితే ఇప్పుడు పాఠశాలల పంథా మారింది. పెన్సిల్ దగ్గర నుంచి పుస్తకాల వరకు, బెల్టు, టై, షూస్, యూనిఫాం అన్నీ ఆయా స్కూళ్లలోనే కొనాలి. దీంతో ఒక్కో విద్యార్థికి సుమారు రూ.10వేలకుపైనే ఖర్చు కళ్ల ముందు కనిపిస్తోంది. ఇక ఏటా పెరుగుతున్న ఫీజులతో అదనంగా మరో రూ.25వేలు కట్టాల్సి వస్తోంది. ఒకవైపు ఆర్థికభారం.. మరోవైపు పిల్లల భవిష్యత్ కోసం మౌనంగానే ముందడుగు వేస్తున్నారు.

**ఒక్కో కుటుంబంపై రూ.వేలల్లో భారం** మధ్యతరగతి కుటుంబాలది ఎపుడూ లెక్కల పుస్తకమే. ఒకవైపు నిత్యావసర సరుకులు, వివిధ అవసరాల ఖర్చులు అడ్డగోలుగా పెరిగిపోయాయి. దీంతో ఏనెలకానెల ఆదాయ, వ్యయాలపై ఆచితూచి అడుగులు వేస్తున్నవారిలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, రోజువారీ కూలీలు ఉన్నారు. అయితే చదువు విషయంలో పేద, మధ్య తరగతి అనే భేదం లేదు. సాధారణ రోజుల్లోనే ఒక చిన్న కుటుంబం ఇంటి అవసరాలకు సుమారు రూ. 25 నుంచి 30వేల వరకు ఖర్చవుతోంది. ఈనెలలో ఇంటి అవసరాలను పక్కన పెడితే కేవలం పిల్లల స్కూలు కోసం ఒక్కొక్కరికీ సుమారు రూ.30వేల నుంచి రూ.50వేల వరకూ ఖర్చుచేయాల్సి వస్తుందని వాపోతున్నారు. అయితే ఒకరితో సరిపెట్టుకునే అంశం కాదని, ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉంటే ఇక అంతే.. జూన్‌లో లక్ష రూపాయలకుపైనే ఖర్చు చేయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

# 10న సీఎం రాక

**రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం**

**యోగ దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష**

**9న మంత్రి నారా లోకేశ్ రాక**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల పదో తేదీన నగరానికి రానున్నారు. సిరిపురం జంక్షన్‌లో వీఎంఆర్‌డీఏ నిర్మించిన నూతన భవనంలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌తోపాటు మరికొన్ని అభివ ృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించనున్నారు. ఇంకా అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లపై ఆయన సమీక్షిస్తారు. సీఎం పర్యటనకు సంబంధించి పూర్తిస్థాయి షెడ్యూల్ రావలసి ఉంది. ఐటీ, మానవ వనరుల అభివ ృద్ధి శాఖా మంత్రి నారా లోకేశ్ ఈనెల తొమ్మిదో తేదీ ఉదయం 8.30 గంటలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు చేరుకుని, ఇక్కడ నుంచి రోడ్డు మార్గాన పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనకు వెళతారు. ఆరోజు రాత్రి నగరానికి చేరుకుని టీడీపీ కార్యాలయంలో బస చేస్తారు. ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు బయలుదేరి విజయవాడ వెళతారు.

## ‘ఈగల్’ ఆన్ డ్యూటీ..!

పర్యవేక్షణ, అనుమానాస్పద లావాదేవీల గుర్తింపు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారుల నెట్‌వర్క్, ఆన్‌లైన్‌లో జరిగే డ్రగ్స్ విక్రయాలను గుర్తించి అడ్డుకోవడం, డార్క్‌వెబ్‌పై నిఘా వంటి చర్యలతో పాటు వివిధ విభాగాల ద్వారా సమాచార సేకరణ, స్మగ్లర్ల ప్రొఫైలింగ్, వారి ఆర్థికమూలాల విశ్లేషణ ద్వారా డ్రగ్స్‌ను రాష్ట్రం నుంచి సమూ లంగా నిర్మూలించడంపై ఈగల్ పనిచేస్తుంది. కొరియర్ల స్మగ్లర్లు నుంచి స్వాధీనం చేసుకునే సెల్‌ఫోన్లు, వివిధ పరికరా లను డిజిటల్ ఫోరెన్సిక్ ద్వారా విశ్లేషించి కింగ్‌ఫిన్‌లను ప ట్టుకుంటారు. మారుమూల ప్రాంతాల్లో జరిగే గంజాయి సాగు ప్రాంతాల్ని డ్రోన్లు, శాటిలైట్ చిత్రాల ద్వారా గుర్తించి ధ్వంసం చేయనుంది. రాష్ట్ర సరిహద్దులు, గంజాయి రవాణా చేసే మార్గాల్లో కృత్రిమ మేధ ఆధారిత సీసీ కెమెరాలు, ఫేషియల్ రికగ్నే షన్ ఆటోమేటెడ్ నెంబర్ ప్లేట్ల రికగ్నేషన్ వంటివి ఉపయోగిస్తారు. అమరావతిలో ప్రధాన కార్యాలయం ఉంది. ఈగల్‌లో 26 నియం త్రణ కణాలు, ప్రత్యేక కోర్టులు ఉన్నాయి.

**కాల్ సెంటర్ 24 గంటలు..** డ్రగ్స్, గంజాయి ముఠాలపై సమాచారం ఇచ్చేందుకు టోల్ ఫ్రీ నెంబర్.1972ను ఏర్పాటు చేసింది. అమరావతి ప్రధాన కేంద్రంలోని కాల్ సెంటర్ 24 గంటలు పనిచేస్తుంది. ఈగల్, నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, జిల్లా నార్కోటిక్స్ కంట్రోల్ విభాగాల్లో కలిపి మొత్తం 459 మంది సిబ్బంది పనిచేస్తారు. 249 మందిని ప్రధాన కార్యాలయానికి, 66 మందిని నార్కోటిక్స్ స్టేషన్‌కు, 114 మందిని జిల్లా విభాగాలకు కేటాయించారు. వీరందరినీ పోలీసు శాఖలోని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకుంటారు. అనంతరం వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. ఈ విభాగంలో పని చేసే వారికి 30 శాతం అదనంగా అలవెన్సు కూడా ఇవ్వనున్నారు. 12మంది కాల్ టేకర్లతో కూడిన టోల్‌ఫ్రీ, సెంట్రల్ కంట్రోల్ రూం కమ్యూనికేషన్, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాలను బలోపేతం చేస్తుంది. పారదర్శకతను నిర్ధారించడానికి, దుర్వినియోగాన్ని నిరోధించడానికి, సీజ్ చేయబడిన మాదక ద్రవ్యాలను సీసీ టీవీ నిఘాతో కూడిన సెంట్రల్ డిపాజిటరీ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తారు. రాష్ట్రస్థాయిలో నాలుగు టాస్క్‌ఫోర్సు బ ృందాలు ఉంటాయి. అమరావతిలో నార్కోటిక్స్ పోలీస్‌స్టేషన్‌ను రాష్ట్రమంతటా పరిధి కల్పించారు. ఇక్కడి సిబ్బంది ఏపీలో ఎక్కడైనా సరే డ్రగ్స్, గంజాయి సంబంధిత కేసుల నమోదు, దర్యాప్తు చేయొచ్చు. డీఎస్పీ స్థాయి అదికారి ఈ స్టేషన్‌కు ఎస్‌హెచ్‌వోగా వ్యవహరిస్తారు.

**జిల్లాలో ఈగల్ పాత్ర** జిల్లా వ్యాప్తంగా ఈగల్ టీం ఏర్పాటైంది. ఓ ఎస్‌ఐతో పాటు ఐదారు మంది ఈగల్ టీమ్‌లో పని చేస్తున్నారు. విద్యార్థులు, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా రక్షించడం, వివిధ కార్యక్రమాలను జిల్లాలో నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1972 ద్వారా సమాచారం సేకరించడం, మాదక ద్రవ్యాల బారిన పడిన వారికి పునరావాస కేంద్రాలను తరలించడం వంటి ఈగల్ టీం ముఖ్య ఉద్దేశం.

**వివిధ కార్యక్రమాల నిర్వహణ** మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు వివిధ కార్యక్ర మాలను జిల్లాలో నిర్వహిస్తున్నారు. సిబ్బందికి మాదకద్రవ్యాల వినియోగం యొక్క సంకేతాలను ఎలా గుర్తించాలో వివరిస్తారు. మాదక ద్రవ్యాల సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించడం, వారిని ఎలా సంప్రదించాలో వివరిస్తున్నారు. మాదక ద్రవ్యాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు. గంజాయి పెంచిన.. పంచినా.. పీల్చినా నేరం అని దానికి శిక్షలు కూడా ఉన్నాయని సిబ్బంది వివరిస్తున్నారు.

**నిషేధం మాటున వాడకం**

జిల్లాలో డ్రగ్స్ వినియోగం చాపకింద నీరులా సాగుతుంది. చెన్నై, బెంగుళూరు ప్రాంతాల నుంచి మత్తుమందు జిల్లాకు దిగుమతి అవుతున్నట్లుగా తెలుస్తుంది. ఇటీవల జిల్లాలో గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. రెండేళ్ల క్రితం తాలుకా సీఐ ఓగంజాయి బ్యాచ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తే సుమారు 30మందికి పైగా కళాశాల విద్యార్థులు గంజాయి వాడుతున్నట్లుగా గుర్తించి ఆశ్చర్యానికి గురయ్యారు. గంజాయి వాడకం ముఖ్యంగా ప్రధాన వైద్య విభాగంలోని విద్యార్థులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల విజిలెన్స్ అధికారులు కూడా దాడులు చేస్తే కొన్ని మందుల షాపుల్లో కూడా మత్తును కలిగించే కొన్ని డ్రగ్స్‌ను ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే ఇస్తున్నట్లు గుర్తించి వారిపై కేసులు కూడా నమోదు చేశారు.

# ఉన్నవి వదిలేసి, బయట కొనుగోలు చేసి...!

**ఇదీ కేజీహెచ్ ఉన్నతాధికారుల నిర్వాకం**

**ఆస్పత్రిలో ఆరు ఆక్సిజన్ ప్లాంట్లు**

**కొవిడ్ సమయంలో రూ.5.22 కోట్లతో ఏర్పాటు**

**వాటిని వినియోగించుకోకుండా, బయట కొనుగోలు చేస్తున్న వైనం**

**నెలకు రూ.30 లక్షల వరకూ వ్యయం**

**సమర్థించుకునేందుకు అంతా క్వాలిటీ ఉండదంటూ అడ్డగోలు వాదన**




కేజీహెచ్‌లో ఆరు ఆక్సిజన్ ప్లాంట్లు ఉన్నాయి. అయితే అధికారులు వాటిని ఉపయోగించుకోకుండా, బయట ప్రైవేటు సంస్థల నుంచి ఆక్సిజన్ కొనుగోలు చేస్తుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కరోనా తొలి, మలి దశల్లో ఆక్సిజన్ అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. అటువంటి పరిస్థితి పునరావ ృతం కాకూడదన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆస్పత్రుల్లో గాలి ద్వారా ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్లను ఏర్పాటుచేశాయి. ఈ క్రమంలోనే కేజీహెచ్‌లో కూడా ఆరు ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. ఒక్కొక్క దానికి రూ.87 లక్షల చొప్పున ఆరింటికి రూ.5.22 కోట్లు వెచ్చించారు. ఒక్కో యూనిట్‌లో నిమిషానికి వేయి లీటర్లు ఆక్సిజన్ తయారుచేసే సామర్థ్యం కలిగిన యంత్రాలను ఏర్పాటుచేశారు. అయితే వైరస్ తగ్గుముఖం పట్టిన తరువాత వాటిని ఆస్పత్రి అధికారులు పూర్తిగా గాలికి వదిలేశారు. కింగ్ జార్జ్ ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్లకు రెగ్యులర్‌గా ఆక్సిజన్ అవసరమవుతుంది. అందుకోసం ప్రైవేటు సంస్థ నుంచి ఆక్సిజన్ కొనుగోలు చేస్తున్నారు. ఇందుకు ప్రతినెలా ఆస్పత్రి అధికారులు రూ.30 లక్షలకుపైగానే వెచ్చిస్తున్నారు. ఆస్పత్రిలో 20 కిలోలీటర్లు, 13 కిలోలీటర్లు సామర్థ్యం కలిగిన రెండు ట్యాంకర్లు ఉన్నాయి. ప్రైవేటు సంస్థ నుంచి కొనుగోలు చేసిన ఆక్సిజన్‌ను ఆ ట్యాంకుల్లో స్టోర్ చేసి వార్డులకు సరఫరా చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సెంట్రలైజ్డ్ ఆక్సిజన్ సరఫరా సిస్టమ్‌ను ఏర్పాటుచేశారు. అయితే ఆస్పత్రిలో గల ప్లాంట్ల ద్వారా ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తే రోగుల అవసరాలు తీరేందుకు అవకాశం ఉంది. అయితే, అధికారులు మాత్రం వాటిని నిర్లక్ష్యం చేసి బయట నుంచి కొనుగోలు చేయడం విశేషం. ఒక్క కేజీహెచ్‌లోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వాస్పత్రుల్లో ఇదే విధానాన్ని అనుసరిస్తుండడం గమనార్హం. దీనివల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతోందన్న విమర్శలు వస్తున్నాయి.

**అధికారుల వాదన ఇదీ..** ప్రస్తుతం గాలి ద్వారా ఆక్సిజన్ తయారుచేయాలంటే భారీగా ఖర్చవుతుందని, అందులో కూడా ప్యూరిటీ తక్కువగా ఉంటుందని కేజీహెచ్ అధికారులు చెబుతున్నారు. అయితే, ప్యూరిటీ తక్కువగా ఉంటే కొవిడ్ రోగులకు ఎలా అందించారన్న ప్రశ్న ఇక్కడ ఉత్పన్నమవుతోంది. ఆ ప్లాంట్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఉత్పత్తి అయ్యే ఆక్సిజన్‌ను రోగుల అవసరాలకు వినియోగించు కోవచ్చునని, కొన్నిరకాల వ్యాధులతో బాధపడే రోగులకు లిక్విడ్ ఆక్సిజన్ కావాల్సి వస్తే బయట కొనుగోలు చేయవచ్చునని నిపుణులు సూచిస్తున్నారు. పూర్తిగా కొనుగోలు చేసిన లిక్విడ్ ఆక్సిజన్‌పై ఆధారపడి, ఆస్పత్రిలో ఉన్న ప్లాంట్లను మూలకు చేర్చడం సమంజసం కాదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తున్నారు. దీనిపై కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానందను వివరణ కోరగా...ఆక్సిజన్ ప్లాంట్లను వినియోగంలోకి తీసుకువచ్చే పనిలో ఉన్నట్టు చెప్పారు. ఆక్సిజన్ ప్లాంట్ల ద్వారా తయారు చేసే ఆక్సిజన్‌తో పోలిస్తే లిక్విడ్ ఆక్సిజన్ క్వాలిటీ బాగుంటుందన్నారు. దీనిపై చాలాకాలం స్టడీ చేసిన తరువాతే కొనుగోలు చేస్తున్నామని, అయినప్పటికీ ఆక్సిజన్ ప్లాంట్లను పూర్తిగా వినియోగంలోకి తీసుకు వస్తామన్నారు.

# ఏపీ చరిత్రలో తొలిసారిగా... ఒకేసారి 4,851 మందికి ప్రమోషన్లు

**ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో**
**పారదర్శకతకు ప్రభుత్వ ప్రాధాన్యం**
**ఆన్‌లైన్ విధానంపై వదంతులు**
**నమ్మవద్దని విద్యాశాఖ స్పష్టీకరణ**
**ఈ ఏడాది ఇప్పటికే 35,235**
**బదిలీలు, 4,853 ప్రమోషన్లు పూర్తి**
**టీచర్లకు వెసులుబాటుగా పలు**
**నూతన సాంకేతిక సౌకర్యాల కల్పన**
**మాన్యువల్ కౌన్సెలింగ్‌లోని**
**ఇబ్బందులకు ఆన్‌లైన్‌తో చెక్**
**2015 నుంచే వెబ్ ఆధారిత**
**బదిలీల ప్రక్రియ విజయవంతం**

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి, పారదర్శకతకు పెద్దపీట వేస్తోంది. ఎలాంటి మానవ ప్రమేయం లేకుండా, కేవలం సర్వీసునే ప్రామాణికంగా తీసుకుంటున్న ఈ ఆన్‌లైన్ విధానంపై కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులకు స్పష్టం చేసింది. పైరవీలకు, రాజకీయ జోక్యానికి ఆస్కారం లేదని భరోసా ఇచ్చింది. ఈ ఏడాది రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా, ఎటువంటి రాజకీయ ప్రమేయానికి తావులేకుండా ఆన్‌లైన్ ద్వారా 4,853 పదోన్నతులు, 35,235 బదిలీలు విజయవంతంగా పూర్తి చేసినట్లు విద్యాశాఖ ప్రకటించింది. ఉపాధ్యాయ సంఘాలతో పలు దఫాలుగా చర్చించి, వారి సూచనలు పరిగణనలోకి తీసుకుని, ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చేందుకు ప్రభుత్వం “టీచర్ ట్రాన్స్‌ఫర్స్ యాక్ట్”ను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం అన్ని బదిలీలను కేవలం ఆన్‌లైన్ ద్వారానే నిర్వహిస్తున్నారు. 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఆన్‌లైన్ బదిలీల్లో ఉపాధ్యాయుల సౌలభ్యం కోసం పలు నూతన సాంకేతిక సౌకర్యాలు ప్రవేశపెట్టారు. మండల కేంద్రం నుంచి పాఠశాల దూరం, క్లస్టర్లలో ఖాళీల వివరాలు స్పష్టంగా చూపుతున్నారు. ఆప్షన్లను పలుమార్లు మార్చుకునే వీలు, అవగాహన వీడియోలు, సాంకేతిక సందేహాల నివ ృత్తికి సహాయ కేంద్రాలు ఏర్పాటుచేశారు.



తప్పనిసరి బదిలీ అయ్యేవారు తమ ఆప్షన్లను ఖచ్చితంగా ఖరారు చేయాల్సి ఉంటుంది. గతంలోని మాన్యువల్ కౌన్సెలింగ్‌లో ఖాళీల వివరాలు వెంటనే తెలియక సీనియర్లు నష్టపోవడం, రోజుకు కొద్దిమందికే కౌన్సెలింగ్ సాధ్యమవడం, సుదూర ప్రాంతాల నుంచి వచ్చి గంటల తరబడి వేచి చూడాల్సిన ఇబ్బందులు వంటి సమస్యలుండేవని విద్యాశాఖ గుర్తుచేసింది. ఆన్‌లైన్ విధానం వీటికి తెరదించి, సమయం, శ్రమ ఆదా చేయడంతో పాటు, పైరవీలకు పూర్తి అడ్డుకట్ట వేసిందని అధికారులు స్పష్టం చేశారు. సీనియారిటీకి న్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1998లో బదిలీల కోసం కౌన్సెలింగ్ విధానం ప్రారంభం కాగా, మాన్యువల్ పద్ధతిలోని లోపాలను అధిగమించేందుకు 2015లో తొలిసారిగా వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఈ విధానం ఉపాధ్యాయులలో నమ్మకాన్ని పెంపొందించింది. గత ప్రభుత్వం కూడా ఇదే ఆన్‌లైన్ విధానాన్ని కొనసాగించగా, ప్రస్తుత ప్రభుత్వం దానిని మరింత మెరుగుపరిచి, సాంకేతికత సాయంతో ఎలాంటి అపోహలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్టు విద్యాశాఖ వెల్లడించింది.

# బుడ్డా చొరవతో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ



## నియోజకవర్గంలో 20 కోట్లతో అభివృద్ధి పనులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు :** శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవ కృషి కారణంగా గ్రామీణ ప్రాంతాలలో రోడ్లకు మహర్దశ పట్టుకుంది. గత ఐదేళ్ల వైఎస్ఆర్ ప్రభుత్వ పాలనలో గ్రామాలు ఎక్కడ కూడా రోడ్ల నిర్మాణానికి నోచుకోలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రత్యేకించి రోడ్లను ఏర్పాటు చేసే విషయంలోనే ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవ చూపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రోడ్లు ఏర్పాటు చేసేందుకు గాను నిధులను మంజూరు చేసుకునే విషయంలో బుడ్డా రాజశేఖర్ అత్యంత చొరవ చూపారు. గతంలో ఎన్నడు లేని విధంగా శ్రీశైలం నియోజకవర్గానికి 20 కోట్ల నిధులను మంజూరు చేయించుకున్నారు. జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి పథకం కింద మంజూరైన ఈ నిధులను గ్రామాలలో సిమెంటు రోడ్లు నిర్మించుకోవాలని కార్యకర్తలకు సూచించి ఆ మేరకు నిర్మాణపు పనులు అన్నింటిని కార్యకర్తలకే కేటాయించారు.



నియోజకవర్గంలోని శ్రీశైలం, ఆత్మకూరు బండి ఆత్మకూరు,మహానంది మండలాలకు నిధులను కేటాయించారు. ఉరుకులు పరుగుల మీద రోడ్ల నిర్మాణాలను చేపట్టి పూర్తి చేయించి పండుగ వాతావరణం లో అట్టహాసంగా నూతన రోడ్లను బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఒక బండి ఆత్మకూరు మండలానికి రోడ్ల నిర్మాణానికి గాను రెండు కోట్లకు పైగా నిధులను కేటాయించారు. బండి ఆత్మకూరులో సంత మార్కెట్లో సిమెంటు రోడ్డు నిర్మించేందుకు గాను 25 లక్షల రూపాయలను కేటాయించారు. రోడ్డు నిర్మాణానికి ఇరుపక్కల పోరంబోకు భూమిని ఆక్రమణదారులు ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్నారు. దీంతో రోడ్డు నిర్మాణానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఈ విషయంలో రాజకీయాలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో పెన్షన్లను పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిమెంటు రోడ్డు నిర్మాణానికి గాను అడ్డు చెబుతున్న వ్యక్తులతో బహిరంగ ప్రదేశంలోనే చర్చించారు. ఆక్రమణల తొలగింపులో అందరూ సహకరిస్తేనే రోడ్డు వెడల్పుగా నిర్మించుకునే అవకాశం ఉంటుందని ఈ విషయంలో అందరూ సహకరించాలని బుడ్డా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆక్రమణదారులు కూడా బుడ్డా రాజశేఖర్ రెడ్డి నిర?యానికి అడ్డు చెప్పలేదు. తదనంతరం మార్చి నెలలో పోలీసు బందోబస్తు మధ్య ప్రోక్ లైనర్ రప్పించి ఆక్రమణ తొలగింపు పూనుకున్నారు. ఆక్రమణల తొలగింపు విషయంలో విద్యుత్ స్తంభాలు అడ్డు వచ్చాయి. రోడ్డు వేసే ముందు ఇరుపక్కల ట్రైన్లు నిర్మించాలి కాబట్టి స్తంభాల తొలగింపులో కూడా జాప్యం ఏర్పడింది. తర్వాత బుడ్డా చొరవతోనే రోడ్డు నిర్మానికి విద్యుత్ స్తంభాల అడ్డు రావడంతో విద్యుత్ స్తంభాలను కూడా తొలగించారు. అనంతరం సిమెంటు రోడ్డు నిర్మాణపు పనులు చక చక జరిగిపోయాయి. అనతి కాలంలోనే సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తయి వెడల్పుగా కనిపిస్తూ ఉండటంతో ఈ ప్రాంత వాసులందరూ ఆనందంలో మునిగి తేలుతున్నారు. ప్రత్యేకించి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతోనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తయింది. నిర్మాణం విషయంలో అభ్యంతరాలు ఏర్పడుతూ ఉండడంతో ప్రతి విషయంలోనూ సర్వం తానై అటు పంచాయతీరాజ్ అధికారులతో ఏదో ట్రాన్స్కో అధికారులతోనూ మాట్లాడి రోడ్డు నిర్మాణం పూర్తయ్యేందుకు సంపూర?ంగా సహకరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**పల్లె వెలుగు : వెలుగోడు** మండలంలో నీ రేగడ గూడూరు గ్రామంలో బక్రీద్ వేడుకలు ఘనంగాలు నిర్వహించారు. బక్రీద్ (ఈదుల్ జోహా) అనేది త్యాగాలకు ప్రతిరూపం. నిజాయితీ,విశ్వాసంలకు సంబంధించినది. ప్రతి ముస్లిం తన జీవితంలో నిజాయితీ, విశ్వాసం కలిగి ఉండాలని సూచిస్తుంది. ఈద్గాలో మండల ముస్లిం సోదరులు ఈదుల్ జోహా నమాజ్ లో పాల్గొన్నారు. ఒకరినొకరు ఆత్మీయ ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో, విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఆజం బేగ్, అప్సర్ భాష, షేక్ కలిముల్లా, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న సేవలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ దంపతులు



**పల్లె వెలుగు శ్రీశైలం** నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్లను కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు,దర్శనార్థం ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేత్ దంపతులకు ఆలయం ఈవో శ్రీనివాసరావు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం కేంద్ర మంత్రి సంజయ్ సేత్ దంపతులు శ్రీస్వామి వారికి రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు దర్శనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఆలయ వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయం ఈవో శ్రీనివాసరావు శ్రీస్వామి అమ్మవార్లకు చిత్రపటం,తీర్థ ప్రసాదాలను కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేతు దంపతులకు అందజేశారు....

# నంద్యాలలో ఘనంగా బక్రీదు పండుగ వేడుకలు.





### త్యాగానికి ప్రతీక బక్రీద్

### ఈద్గాలో , మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు.

**పల్లె వెలుగు నంద్యాల.** దైవం పట్ల విశ్వాసానికి ప్రతీకగా నిర్వహించే బక్రీద్ పండుగను నంద్యాల పట్టణ ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. నంద్యాలు బొమ్మల సత్రం ఈద్గాలో మతగురువు మౌలానా మహబూబ్ భాష భీమవరం ఈద్గాలో మౌలానా అబ్దుల్ హాది, ఎస్ ఆర్ బి సి ఈద్గా లో ముఫ్తీ మహమ్మద్ రఫీ, సాయిబాబ నగర్ ఈద్గా లో నంద్యాల జిల్లా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ బాష సిద్ధిఖీ దాదాపు 20 మసీదులలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగకు ప్రత్యేక నమాజులు (ఈద్ - ఉల్- జుహ) చేశారు. నమాజుల అనంతరం ముస్లిం సోదరులు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈద్గా ల వద్ద బందోబస్తీ దాదాపు 200 మంది పోలీసుల ఏర్పాటు చేసినట్లు పోలీసు శాఖ వారు తెలిపారు. సాయిబాబ నగర్ ఈద్దాలో ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ బాష సిద్ధిఖీ మాట్లాడుతూ ప్రతి మనిషి ప్రవక్త సూచించిన ఆధ్యాత్మిక ధర్మ పతంలో జీవించాలని, ఓర్పు, సహనాన్ని పెంచుకొని స్వార్ధ బుద్ధిని విడనాడాలని సూచించారు.

అందరు కలిసి మెలసి హిందువులైనా, క్రైస్తవులైనా, ముస్లింలైనా ఏక భావంతో ఉండాలని హిందు సోదరులరి కి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## త్యాగనికి ప్రతీక బక్రీద్

### భక్తీ శ్రద్ధలతో పండుగ వేడుకలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలంలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.గ్రామాల్లో ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఫ్తీ సాబ్, ఆఫీజ్ ల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు.దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు.ఇస్లాం సూచించిన సన్మార్గంలో నడిచి, పేదలకు దాన, ధర్మాలు చేయాలని, పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం, కృషి చేయాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే సూర్తేని చాటి చెబుతుందన్నారు. త్యాగనికి బక్రీద్ పండుగ నిదర్శనమని, ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా, రాగద్వేషాలకు అతీతంగా ముస్లిం సోదరులందరూ, భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనాలూ చేసుకొని, శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాట్లు.

### ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా డ్రోన్ కెమెరాలతో నిఘా.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు బక్రీద్ పండుగ సందరరేగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.

బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా ఉండడంతో ముస్లిం సోదరులు ప్రార్థనలకు పెద్ద సంఖ్యలో మసీదులు, ఈద్గాల వద్దకు రానున్న సందరరేగా పటిష్ట భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా కొన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ డైవర్షన్ చేయడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ స్థలాలను కేటాయించడం జరిగింది.మరియు ప్రార్థనా స్థలాలు, ఆయా పరిసరాల్లో డ్రోన్ కెమెరాలతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు.



## బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



**గూడూరు పల్లెవెలుగు జూన్ 7** ముస్లిం సోదరులు ఈద్ అల్ అజ్హా బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ముస్లింలు సంప్రదాయ దుస్తుల్లో మసీదులను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచే మసీదుల్లో నమాజ్ నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా గూడూరు లో ముత్తావల్లి ఖలీల్ ఈద్గాలో ముస్లిం.సోదరులుప్రత్యేకప్రార్థనల్లోపాల్గొన్నారు. కాజీ కాజా హుస్సేన్ మాట్లాడుతూ ప్రతిగా నిలిచే బక్రీద్ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు ప్రార్థనలు అనంతరం ఒకరికొకరు ఆలింగనంతో శుభాకాంక్షలు తెలుపుకుంటూ సౌభ్రాతృభావాన్ని చాటుకున్నారు.



**ఇస్లామిక్ పవిత్ర గ్రంథాల్లో విశేష ప్రాధాన్యత**

బక్రీద్ పండుగకు ఇస్లామిక్ పవిత్ర గ్రంథాల్లో విశేష ప్రాధాన్యత ఉంది. హజరత్ ఇబ్రాహీం అల్లాహ్‌కు తన కుమారుడిని త్యాగం చేయడానికి సిద్ధపడ్డ త్యాగానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. అల్లాహ్ ఆ త్యాగాన్ని గుర్తించి, కుమారుడి స్థానంలో గొర్రెను పంపాడన్న నమ్మకం ఉంది. ఆ విధంగా ముస్లింలు బక్రీద్ రోజున జంతువులను బలి ఇస్తారు. ఆ మాంసాన్ని కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, పేదలతో పంచుకుంటారు. ఇది త్యాగం, సేవ, సమానత్వానికి ప్రతీకగా భావిస్తారు ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై తిమ్మయ్య తమ పోలీస్ సిబ్బందితో పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత ఏర్పాటు చేశారు

## సరికొత్త టెక్నాలజీని ఆవిష్కరించిన రష్యా

అంతరిక్ష రంగంలో రష్యా మరో కీలక ముందడుగు వేసింది. కక్ష్యలో తిరిగే అంతరిక్ష కేంద్రాల (ఆర్బిటల్ స్టేషన్ల) నుంచి వ్యోమనౌకలను ఆటోమేటిక్‌గా ప్రయోగించడంతో పాటు, ఆ స్టేషన్ల నిర్వహణను రోబోలతో చేపట్టేందుకు వీలు కల్పించే ఓ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసింది. ఈ వినూత్న ఆవిష్కరణకు రష్యా పేటెంట్ కూడా పొందింది. ప్రపంచంలోనే ఇటువంటి టెక్నాలజీ ఇదే మొదటిసారని తెలుస్తోంది. ఈ విషయాన్ని రష్యాకు చెందిన వార్తా సంస్థ టాస్ వెల్లడించింది. ఈ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని త్వరలో నిర్మించనున్న రష్యన్ ఆర్బిటల్ స్టేషన్ (ఆర్ఓఎస్)లో పరీక్షించనున్నారు. ఆ తర్వాత భవిష్యత్తులో చేపట్టే చంద్రుడిపైకి యాత్రలకు (లూనార్ మిషన్లు) కూడా దీనిని ఉపయోగించాలని రష్యా ప్రణాళికలు రచిస్తోంది. రష్యా మొదటి ఉప ప్రధానమంత్రి డెనిస్ మాంటురోవ్ ఈ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి సంబంధించిన వివరాలను అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు వివరించారు. 2030 నాటికి రష్యా సొంతంగా, దశలవారీగా తమ ఆర్బిటల్ స్టేషన్‌ను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..





## కలెక్టర్ జి .రాజకుమారి.

**మహానంది, పల్లె వెలుగు** యోగాతోనే సంపూర? ఆరోగ్యం అని, ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేస్తూ ప్రశాంతతను అలవర్చుకుంటూ, యోగాను మన దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం మహానంది దేవస్థానం ఆవరణలో యోగాంధ్ర నోడల్ ఆఫీసర్, జిల్లా జాయింట్ కలెక్టర్ విషు?చరణ్ పర్యవేక్షణలో రామంద్రమిషన్ గురువు ఆశ ఆధ్వర్యంలో సుమారు 1500 మందికిపైగా యోగసాధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్ల చిత్రపటాలకు పూజలు, వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య జ్యోతి ప్రజ్వళనను చేసి ప్రారంభించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం అన్నారు. ఇందులో 'యోగాఫర్ వన్ఎర్త్ వన్ హెల్త్' అనే నినాదంతో యోగా మాసోత్సవాలను చేయడం జరుగుతోం దన్నారు. నంద్యాల జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైల దివ్యక్షేత్రం, మహానంది, అహెూబిలం, బెలుం గుహలు, పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకునేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. మనం యోగా గురువులు ఇచ్చిన శిక్షణలను అనుసరిస్తూ మన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా జీవిద్దామని పిలుపునిచ్చారు. ప్రతి వార్డు మొదలు జిల్లా కేంద్రాల వరకు ప్రతి ఒక్కరూ యోగాను అనుసరిస్తూ, యోగాంధ్ర లక్ష్యాన్ని పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ మాట్లాడుతూ.. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా యోగానంద కార్యక్రమాలతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో మూడు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా యోగా గురువు ఆశా మార్గదర్శనంలో రామచంద్రమిషన్ సభ్యులు వ ృక్షాసనం, వక్రాసనం, సేతుబంధాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనం, పవన ముక్తాసనం, అర్ధచక్రాసనం, శలభాసనం,ఉష్టాసనం, పాదహస్తాసనం, కపాలభాతి, అనులోమ, విలోమ, శీతలీ, భ్రామరి వంటి ఆసనాలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసిన మహానంది దేవస్థానం ఈవో ఎన్ . శ్రీనివాసరెడ్డితో పాటు ఇతర యంత్రాంగాన్ని కలెక్టర్, జేసీలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ డీఎం అండ్ హెచో డాక్టర్ వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళీక ృష?, ఆయుష్ జిల్లా అధికారిణి డాక్టర్ యశోధ, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,పొదుపు మహిళలు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు, మండల వెలుగు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి: సిఐ నరేష్ కుమార్



**భూపాలపల్లి జూన్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ కోరారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. ఈనెల 09 నుండి 14వ తేదీ వరకు లోక్ అదాలత్ నిర్వహిస్తారని తెలిపారు. పలు రకాల పాత కేసులను పరిష్కరించుకునేందుకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలు వివిధ ఘర్షణలు కేసులు నమోదు చేసుకున్నవి ఇంతవరకు పరిష్కారం కానీ ఇతర కేసులను సైతం రాజు చేసుకునేందుకు ఇదో మంచి అవకాశం అన్నారు. ఎవరు ప్రతికారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ లోక్ అదాలత్ లొ రాజీ చేసుకుని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరు తమ ఆధార్ కార్డులను తీసుకొని పోలీస్ స్టేషన్ కి రావాలని కోరారు. ఇందుకోసం ఎస్సైలు మచ్చ.సాంబమూర్తి,రమేష్,శ్రీలత,కోర్టు కానిస్టేబుల్ సురేష్ లను సంప్రదించాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచండి: జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి జూన్ 07 పల్లె వెలుగు ప్రతినిధి :** సర్కారు బడుల్లో విద్యార్థు ల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 19వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై విద్యా, సంక్షేమ శాఖలు, డిఆర్డీఓ, పంచాయతి, కార్మిక, మున్సిపల్, మెప్మా తదితర శాఖల అధికారులతో నిర్వ హించిన సమావేశంలో జిల్లా కలెక్టర్, మాట్లాడారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యం లో "బడిబాట కార్యక్రమా న్ని జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 6 నుండి 19వ తేదీ వరకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం విస్త ృతంగా కార్యక్రమాలు నిర్వహించి బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూ నిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇవన్నీ ప్రజలకు తెలియ చెప్పి అధిక సంఖ్యలో విద్యా ర్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పాఠశాలాలల్లో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశా రు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 450 పాఠశాలలు ఉండగా అందులో 34 పాఠశాలల్లో విద్యార్థులు నమోదు కాలే దని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని వివరించారు.

# పెద్దమ్మ దేవర ఏర్పాట్లను పరిశీలించిన, డిఎస్పి ప్రమోద్





## టిడిపి నాయకులు భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా విఖ్యాత్ రెడ్డి

**దొర్నిపాడు మే 7పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నే గ్రామంలో కొలువుదీరిన మూల పెద్దమ్మ తల్లి దేవర ఏర్పాట్లను ఆర్లగడ్డ డిఎస్పి ప్రమోద్ అదేవిధంగా మాజీ మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు భూమా బ్రహ్మానందరెడ్డి తెలుగుదేశం యువ నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి లుశనివారం పరిశీలించారు, జూన్ 8 9 ,10, తేదీలలో జరిగే దేవర ఉత్సవ కార్యక్రమాలు గురించి ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలను అడిగి తెలుసుకున్నారు ఈ సందరరేగా డిఎస్పి మాట్లాడుతూ దేవర సమీపిస్తుండడంతో ఉత్సవ కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిటీ సభ్యులకు సూచించారు ముఖ్యంగా భక్తులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్తు ,బస్సు సౌకర్యం ,పారిశుద్ధ్యం , దూర ప్రాంతాల నుండి వచ్చే మహిళల కొరకు బాత్రూంల సౌకర్యం,వాహనాల పార్కింగ్ స్థలము ,భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తోపులాట లేకుండా ఉండే విధంగా క్యూలైన్లు ఏర్పాటు మొదలగు వాటిని గురించి కమిటీ సభ్యులతో అడిగి తెలుసుకుని వాటిని పరిశీలించామని వారుతెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవర కార్యక్రమాలను ప్రశాంతంగా అందరూ కలిసికట్టుగా జరుపుకోవాలని ఆయన అన్నారు, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు సీఐ,ఎస్ఐలు చూసుకుంటారని ఆయన అన్నారు పోలీస్ నిబంధనలనుఎవరు ఉల్లంఘించిన కఠిన చర్యలుఉంటాయని ఆయన అన్నారు ,ఈ కార్యక్రమంలో సీ,ఐ మురళీధర్ రెడ్డి ,ఎస్సై సత్యనారాయణ ,సిబ్బంది , తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడుభూమా సంతోష్ రెడ్డి, భూమా సందీప్ రెడ్డి, కర్నాటి కృషా?రెడ్డి, ప్రసాద్ రెడ్డిఆలయ కమిటీ సభ్యులు శీను, శంకరయ్య ,చిన్నన్న ,చిన్న పెద్దన్న ,గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల శిలాఫలకాలను కూలగొట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి: చాడ రఘునాథ్ రెడ్డి



**భూపాలపల్లి జూన్ 07 పల్లె వెలుగు ప్రతినిధి :** భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న అభివ ృద్ధిని ఓర్వలేక కొందరు మూరంచపల్లి నాగారం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల శిలాఫలకాలను కూలగొట్టారని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి అన్నారు. వారు మాట్లాడుతూ శిలాఫలకాలను కూలగొట్టడం పిరికిపంద చర్యని అలాంటి వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగాన్ని కోరారు. గత పది సంవత్సరాలలో గ్రామంలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని గ్రామం నీట మునిగిన పట్టించుకోలేదని ఇప్పుడు చేస్తున్న అభివ ృద్ధి పనులను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ నేతల ప్రోత్బలంతో కొందరు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారని వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# ముస్లీం సోదరులకు అండగా ప్రభుత్వం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి జూన్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** ముస్లీం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ జిల్లా కేంద్రంలోని బాంబుల గడ్డ, గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గాలో బక్రీద్ పర్వదినం సందరరేగా శనివారం ముస్లీం మత పెద్దలతో కలిసి వారు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందరరరేగా ఎమ్మెల్యే జిల్లా ప్రజలకు ఈద్-ఉల్ ఆదా (బక్రీద్) శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ%"ా% త్యాగానికి, సహనానికి, మతసామరస్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తుందన్నారు. ముస్లీం సోదరులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మజీద్ లకు, షాదీఖానాలకు, కబరస్తాన్లకు నిధులిస్తూ వారి సంక్షేమం కోసం పనిచేస్తున్నామన్నారు. ఉపాధి, ఉద్యోగాల్లో, రుణ సౌకర్యాల్లో ముస్లీంలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు. రాజీవ్ యువ వికాస్ లో ముస్లీం సోదరులకు ప్రత్యేక కోటా కేటాయించామన్నారు. పేద ముస్లీం కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు. కులాల పేరుతో, మతాల పేరుతో రెచ్చగొట్టే రాజకీయ పార్టీలను ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాలను సమానంగా భావిస్తుందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో ముస్లీం సోదరులు, అన్నివర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తెదేపా శ్రేణులకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 07:** మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మడకశిర తాలూకా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకార మహెూత్సవానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు చైర్మన్ గా బిఎస్ గురుమూర్తి మరియు వైస్ చైర్మన్ గా శ్రీదేవి మనోహర్ వారు ఈనెల 9న సోమవారం ఉదయం 10 గంటలకు మడకశిర పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారోత్సవం ఏర్పాటు చేసుకున్నామని ఈ కార్యక్రమాన్ని మండలంలోని కూటమి నాయకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులతో కలిసి వారు ఆహ్వానించారు.



అనంతరం మండల కన్వీనర్ మండలంలోని తెదేపా నాయకులు అత్యధికంగ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సభ్యులు కే నరసింహమూర్తి, మార్కెట్ యాడ్ డైరెక్టర్లు విరుపాక్షి, శిల్పా చంద్రశేఖర్, రోళ్ళ మండల కన్వీనర్ దాసి రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్, దేవగానపల్లి మంజునాథ్, రఘు, మారుతి ప్రసాద్, జీకే ఈరన్న, రోళ్ళ కొండ రామకృష?, ఉగ్రే గౌడ్, మాజీ సర్పంచ్ శకనప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి.

**రుద్రవరం. జూన్ 07 పల్లె వెలుగు :** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ క్రిందపడి యువకుడు మ ృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు రుద్రవరం మండలం ఆలమూరు గ్రామానికి చెందిన శేఖర్, విజయలక్ష్మి కుమారుడు చంద్ర (22) తన సొంత ట్రాక్టర్ ను శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైభాగం నుంచి దొర్లుతూ మీద పడడంతో తీవ్రంగా గాయపడ్డారన్నారు. దీంతో అతన్ని చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మ ృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.



# అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం





- అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారు..
- ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాల ధ్వంసంపై ఎమ్మెల్యే సీరియస్..
- అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదన్న ఎమ్మెల్యే..
- మొదటి విడతలో ఇళ్లు రానివారు ఆందోళన చెందకండి..
- ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఇళ్ల మంజూరీ పత్రాల అందజేత

**భూపాలపల్లి జూన్ 07 పల్లె వెలుగు ప్రతినిధి :** అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని, ప్రజా ప్రభుత్వం హయాంలో ఏడాదిన్నరగా భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకే ఇందిరమ్మ ఇళ్ల కొరకు గ్రామాల్లో వేసిన శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం రేగొండ మరియు కొత్తపల్లిగోరి మండలాల్లోని జూబ్లీనగర్, రామన్న గూడెంతండ,భాగిర్తిపేట, దుంపిళ్లపల్లి, గూడెపల్లి, కొడవటంచ, మడతపల్లి, పొనగండ్ల, పోచంపల్లి, రంగయ్యపల్లి, రేపాకపల్లి, రేపాక, కనిపర్తి, రాయపల్లి, రూపిరెడ్డిపల్లి, చెన్నాపూర్, రేగొండ, పెద్దంపల్లి, జగ్గయ్యపేట, తిరుమలగిరి, నారాయణపూర్, కొత్తపల్లి(బీ) గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభా వేదికలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే శిలాఫలకాలను ధ్వంసం చేస్తున్నారని మోరంచపల్లి, నాగారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాల ధ్వంసంపై సరైన పద్ధతి కాదన్నారు. అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నిరోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు.

**శిలాఫలకాల ధ్వంసంపై ఎమ్మెల్యే ఆగ్రహం...** భూపాలపల్లి మండలం మోరంచపల్లి, నాగారం గ్రామాలల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొద్దిగంటల్లోనే శిలాఫలకాలను ప్రతిపక్ష నేతల ప్రోద్బలంతో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా, వారిపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సీరియస్ అయ్యారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఏదైనా ఉంటే వ్యక్తిగత విషయాలు ఉంటే ఉండనివ్వండి. కానీ, అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉండి కూడా పేదలకు ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేని బీఆర్ఎస్ గుండాయిజం మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శిలాఫలక ధ్వంసానికి పాల్పడిన దుండగులను అదుపులోకి తీసుకొని, దానివెనక ఎంతటివారున్నా చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే పోలీసు అధికారులకు ఆదేశించారు.



## కోసిగిలోని ఈద్గాలో ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్.రాఘవేందర్ రెడ్డి గారు.



**మంత్రాలయం పల్లెవెలుగు ప్రతినిధి:** కోసిగి : కోసిగి మండలంలో శనివారం ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు నిర్వహించారు.ఈసందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం కోసిగిలోని రైల్వే గేట్ సమీపంలో ఈద్గా వద్ద ముస్లింలతో కలిసి మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి ప్రార్థనలు చేసి ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనలు అనంతరం కోసిగిలోని ముస్లిం మత పెద్దలు, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు శాలవాలతో మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డిని కోసిగి మండల టిడిపి నాయకులు ముత్తురెడ్డి,నాడిగేని అయ్యన్న, వక్రాణి వెంకటేష్, చింతలగెని నర్సారెడ్డి లను శాలువాలతో ముస్లిం మత పెద్దలు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్రారెడ్డి ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ త్యాగానికి , సత్యానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినమనీ ఆయన బక్రీద్ ముస్లింలకు ఎంతో ప్రత్యేకమైన రోజు అని ఆయన అన్నారు. ముందుగా శనివారం కోసిగి సమీపాన ఉన్న రైల్వే గేట్ దగ్గర ఈద్గా వద్ద మండలం లోని ఆయా గ్రామాల ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానికంగా ఉన్న జామియా మసీద్ , నూరాని సున్ని , మదీనా , మసీద్ ఏ అక్సా , అన్వరుల్లా ఫారూఖీ మసీదుల నుండి ముస్లిం సోదరులు ర్యాలీ గా బయలుదేరి ఈద్గా వద్దకు చేరుకున్నారు.జాకీర్ మౌలానా బక్రీద్ పండుగ యొక్క గొప్పతనాన్ని ప్రసంగించారు. ఇదిగా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ మంజునాథ్ ఆదేశాల మేరకు కోసిగి ఎస్సై హనుమంతరెడ్డి గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.



# మహానంది క్షేత్రంలో పూజలతోనే పావనం అవుతున్న పనులు..





**అడుగు కూడా ముందుకు కదలని అభివృద్ధి పనులు..**

**ఒకే నిర్మాణ పనులకు పలుసార్లు భూమి పూజలా?..**

**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో భూమి పూజలకే పలు నిర్మాణాలు పరిమితమవుతున్నాయని మండలంలోని ప్రజలు భక్తులు ఆసక్తిగా చర్చించు కుంటున్నారు. క్షేత్రంలోని నంది సదనం 55 వసతి గదుల సముదాయానికి రూ.10 కోట్ల 50 లక్షలతో గత శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి 14- 2- 24 వ తారీఖున భూమి పూజ నిర్వహించారు. మరల అదే నంది సదనం 55 వసతి గదుల సముదాయానికి ఈనెల 9వ తేదీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి తో దేవస్థానం అధికారులు భూమి పూజ చేయిస్తూ ఉండడంతో పలు విమర్శలకు తావిస్తోంది. గతంలో భూమి పూజ నిర్వహించిన నిర్మాణాల గురించి ఊసే ఎత్తని ఆలయ అధికారులు, ఉన్నతాధికారుల మెప్పు కోసమే ఈ భూమి పూజలు అని మండల ప్రజలు, భక్తులు చర్చించుకుంటున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో ,స్వామి అమ్మవార్లకు నిర్వహించే నిశ్చితార్థ మండపాన్ని అభివృద్ధి పేరుతో అడ్డం ఉందని తొలగించిన ఆలయ అధికారులు17-3-24 న కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి వారి చేతుల మీదుగా భూమి పూజ ఆలయ అధికారులు నిర్వహించారు. నిర్మాణాలు ఏవి చేపట్టకుండా తిరిగి30-1-25 న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో భూమి పూజ నిర్వహించి, నేటికీ నిర్మాణానికి నోచుకోలేదని, అందుకే భూమి పూజలకే పరిమితం అవుతున్న నిర్మాణాలు అని మండల ప్రజలు, భక్తులు చర్చించుకుం టున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు రూ. 4 కోట్ల 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 18 గదులు,రెండు డార్మెటులను నిర్మించాల్సిన ఉండగా 26-3-23 నుండి నేటికీ కేవలం గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే నిర్మించి 1, 2 వ అంతస్తులకు అప్రూవల్ కూడా నోచుకోలేదంటే దేవస్థానం అభివృద్ధి పట్ల ఆలయ అధికారులకు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని మండలంలోని ప్రజలు, భక్తులు విమర్శిస్తున్న పరిస్థితి ఏర్పడింది



## మాజీ ఎంపీ చేపట్టిన సేవ్ ఆర్డిటి పాదయాత్రకు ఎంపీపీ ఈరన్న సంఘీభావం



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 07:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన విద్య వైద్యం నిరుపేదలకు ఇల్లు వంటి అనేక రకాల సౌకర్యాలను కల్పించి వెనుకబడిన తరగతుల ప్రజలను జిల్లాలో అభివృద్ధి వైపు పరుగులు పెట్టించి పేదల మొహాల్లో చిరునవ్వు చిందించిన ఆర్డిటి సంస్థ యొక్క ఫారిన్ కాంట్రిబ్యూషన్ యాక్ట్ (ఎఫ్ సి ఆర్ ఏ) అనుమతులు పునరుద్ధరించాలని మాజీ ఎంపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని శెట్టూరు మండలం యాటకల్లు దగ్గర పాదయాత్రకు అమరాపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎంపీపీ ఈ బోయ ఈరన్న మరియు వైస్ ఎంపీపీ కృష?మూర్తి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ కార్యక్రమంలో సెట్టూరు ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, గంగన్న, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం నుండి కర్నూలుకు రైల్వే లైన్ వేయాలని

# భారత కమినిస్టు పార్టీ డిమాండ్

**మంత్రాలయం పల్లెవెలుగు ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గత నాలుగు సంవత్సరాలు ముందు కరోనా రావడంతో కోసిగిలో రైల్వే స్టేషన్లో నిలబడే రైళ్లు రద్దు చేయడం జరిగింది రద్దు అయిన అప్పటినుండి ఇప్పటివరకు చాలామంది ప్రయాణం చేసే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు ఆర్టీసీ బస్టాండ్ లో సిపిఐ కోసిగి మండల సమితి ఆధ్వరంలో గతంలోనూ స్టేషన్లో నిలబడే బండ్లను మళ్లీ ప్రారంభించాలని సంతకాలు సేకరణ చేపట్టడం జరిగింది సిపిఐ మండల కార్యదర్శి (యం. గోపాల్) డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఓంకార్ స్వామి మాట్లాడుతూ దేశం మొత్తం మీద చాలా వెనుకబడినది ఈ మండలం నిరక్షరాస్యత దేశంలోనే చిట్ట చివర ఉన్నదని పార్లమెంట్ లోనే తెలిపినారు కోసిగి అభివృద్ధి కావాలంటే ఈ క్రింద కనబరిచిన విషయాలు చర్చించుకోవాలి మంత్రాలయం నుండి కర్నూలుకు రైల్వే లైన్ వేయాలని సర్వే చేసిన కూడా నోచుకోలేదు ఎందుకంటే మంత్రాలయం నుండి నందవరం ఎమ్మిగనూరు కోడుమూరు గూడూరు కర్నూల్ మీదగా సర్వే చేసినారు అది వంకర తింగరగా ఉన్నది. కావున వెనుకబడిన కోసిగి ప్రాంతం నుండి రైల్వే లైన్ వేస్తే చుట్టుపక్కల పుణ్యక్షేత్రము ఉరుకుంద కౌతాళం దర్గా బుడమల్ దొడ్డి ఆంజనేయస్వామి అభివృద్ధి చెందుతాయి కోసిగి మండలం కూడా అభివృద్ధి చెందుతాయి కోసిగి నుండి మాధవరం మంత్రాలయం ఎమ్మిగనూరు మీదుగా డైరెక్టా కర్నూల్ కు రైల్వే లైన్ వేస్తే రైల్వే కూడా ఆదాయం వస్తుంది కరోనాకముందు ఉన్న గుల్బర్గా ప్యాసింజర్ కొల్లాపూర్ ఎక్స్ప్రెస్ ట్రైన్స్ మరల నడపాలి. రైచూర్ నుండి అమరావతి గాని విజయవాడ కూడా డైరెక్ట్ గా ట్రైన్ వేస్తే కోసిగి నందు స్టాపింగ్ ఇవ్వాలి కోసిగి నుండి ముంబై తిరుపతికి ప్రతిరోజు ప్రయాణము చేయువారు ఆదోనికి కానీ మంత్రాలయం గానీ వెళ్లాలి. పూణే కన్యాకుమారి ట్రైన్స్ బెంగళూరు వెళ్ళు ఉద్యాన రైళ్లు కోసిగి నందు స్టాపింగ్ ఇవ్వాలి అలాగే కోసిగి రైల్వే గేట్ దగ్గర అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ అత్యవసరంగా వేయాలి గేటు పడితే అటు ఇటు కొన్ని వందల వాహనాలు నిలబడతాయి చాలామంది బస్సు ప్రయాణంగానే



ఆటో ప్రయాణంగానే టూ వీలర్స్ కానీ అదేవిధంగా గర్భిణులకు కానీ అత్యవసరంగా పోవాలంటే చాలా ఇబ్బందికి గురవుతున్నారు అందుకు తొందరగానే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైతు సంఘం నాయకుడు నరసింహులు, ఆటో డ్రైవర్లు వివిధ ప్రయాణికులు హాజరు కావడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 07:** మండల కేంద్రంలోని స్థానిక హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ ప్రక్కన సిరా రోడ్డు నందు మారుతి క్లినిక్ మరియు ఓం మెడికల్ నిర్వాహకులు హనుమంతే గౌడు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం శనివారం ఏర్పాటు చేశారు. ఆయుర్వేదిక్, హలో ప్రతీక్ డాక్టర్ పాలమ్మ బిఎఎంఎస్ రోగులకు బీపీ, షుగర్, శ్వాస కోస సంబంధిత, అస్తమ సి ఓ పి డి వంటి వ్యాధులకు ఉచిత పరీక్ష నిర్వహించారు. అనంతరం ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు మారుతి క్లినిక్ వైద్యులు అందుబాటులో ఉంటారని ఏ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రీత్ ఫ్రీ ఎడ్యుకేటర్ కాంతా రాజు మరియు రోగులు పాల్గొన్నారు.



# తెరపైకి మళ్లీ జవాన్ భూ సమస్య

### తమ భూమికి బిఎస్ఎఫ్ జవాన్ కు ఎలాంటి సంబంధం లేదంటూ వీడియో వైరల్



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 07:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం క్రియేట్ చేసిన శ్రీ సత్య సాయి జిల్లా అమరాపురం మండలం ఉదుగురు గ్రామానికి చెందిన డి నరసింహమూర్తి జమ్మూ కాశ్మీర్ దేశ సరిహద్దు ప్రాంతంలో నుండి మా మామ కదురప్ప కు సంబంధించిన భూ సమస్య పరిష్కారం కొరకు చేసిన వైరల్ వీడియో తెలిసిందే. ఇందుకు సంబంధించి మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు తన బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఒక వీడియోను విడుదల వీడియో ఆధారంగా వారు మాట్లాడుతూ బిఎస్ఎఫ్ జవాన్ వీడియో రూపంగా తెలిపిన కదరప్పకు కొడుకులు లేరని తెలిపినది అవాస్తవమని అతనికి ఒక కొడుకు నాలుగు కుమార్తెలు ఉన్నారని మంత్రివర్యులు, నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,నారా లోకేష్, మడకశిర శాసనసభ్యులు రాజు, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు నమస్కారములు అంటూ జవాన్ సార్ మీ బావది కరా?టక రాష్ట్రం గోపాల్ కాలనీ గ్రామంలో నివసిస్తున్నారు. మీది ఉదుగూరు గ్రామం, మాది శ్రీ సత్యసాయి జిల్లా, మడకశిర తాలూకా అమరాపురం మండలం కే.శివరం గ్రామము ఈ భూమికి మీకు ఎలాంటి సంబంధం లేదు. మా తాత కి బ్రిటిష్ ప్రభుత్వం 1930 సంవత్సరమునందు డి పట్టా మంజూరు చేసినది. డీ పట్టా కూడా ఉన్నది మా తాత చనిపోయిన తర్వాత మా నాన్నలకు సబ్ డివిజన్ చేసినారు. ఆ సబ్ డివిజన్ కాఫీ కూడా ఉన్నది. మా నాన్నలు చనిపోయిన తర్వాత, మా అమ్మకు పాస్ బుక్, వన్ బి ఇచ్చినారు. మీరు ఫేక్ పట్టా చేయించుకుని మా భూమిని కబ్జా చేశారు మీ బావ కరా?టక రాష్ట్రంలో కూడా మీ బావకు డి పట్టా ఇచ్చినారు. అక్కడ మీ బావ వక్క తోట పెంచినారు .అలాగే మీ బావకు కుమారులు లేరని ఫేక్ వీడియో పెట్టారు .ఈ ఫేక్ వీడియోలో కదురప్పకు కుమారులు కూడా ఉన్నారు. ముగ్గురు కుమార్తెలు కూడా ఉన్నారు. ఆ కుమార్తెలలో మీరు కూడా ఒక కుమార్తెను పెళ్లి చేసుకున్నారు. ఇలాంటి ఫేక్ వీడియో పెట్టి మాలాంటి నిరుపేద మహిళలను, పిల్లలను అన్యాయం చేస్తున్నారు. 95 సంవత్సరాల నుంచి మా భూమిని సాగు చేస్తున్నాము .గ్రామంలో విచారించి మాకు న్యాయం చేయాలని కోరుచున్నాము అంటూ వీడియో రూపంగా తెలియజేస్తూ మళ్లీ మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు మరియు బిఎస్ఎఫ్ జవాన్ భూ సమస్య మళ్లీ తెరపైకి రావడంతో అధికారులు ఈ భూ సమస్యపై ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన శ్రీ గడివేముల రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులు




**పల్లె వెలుగు న్యూస్ గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ప్రతిభ పురస్కారాలకు(షైనింగ్ స్టార్స్ అవార్డు) ఎంపికైన గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డు సాధించిన శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థులు

1.బి. శ్రీ భారతి 587/600 తండ్రి బి. శ్యామసుందర రెడ్డి

2.జె. స్వామినాథ్ 579/600 తండ్రి జె. వెంకటేశ్వర్లు

3.కె. త్రివేణి 573/600 తండ్రి కె. రాముడు ఈ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వము 20వేలు రూపాయల నగదు, మేమెంటో లను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందిస్తున్నారు. ఈ సందరరేగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పాఠశాల తరుపున కరస్పాండెంట్ శ్రీ యం. రామేశ్వర రావు, ఏ. ఓ శ్రీ యం. రాఘవేంద్ర రావు శుభాబివ%శీ%దనాలు తెలిపారు.

# హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మికి ఫోన్ వేధింపులు



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మేయర్ గద్వాల విజయలక్ష్మికి బెదిరింపు ఫోన్ కాల్స్ రావడం కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి వేధించాడు. అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. మేయర్‌తో పాటు ఆమె తండ్రి కేశవరావు (కేకే)ని అంతం చేస్తానంటూ దుండగుడు వాయిస్ మెసేజ్‌లు పెట్టాడు. బోరబండలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సర్దార్‌కు చెందిన వ్యక్తిగా చెప్పుకున్నాడు. అసభ్యకరమైన పదజాలంతో బెదిరింపులు రావడంతో మేయర్ పీఆర్వో దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి ఎవరనే దానిపై ఫోన్ నెంబర్ ఆధారంగా ఆరా తీస్తున్నారు.

# 50 మంది ఐఏఎస్ అధికారులతో స్టడీ టూర్ సమావేశం

### వారికి స్వాగతం పలికిన కేంద్ర కార్మిక శాఖ అధికారి హలుకూరు రాఘవేంద్ర వాల్మీకి







**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ జూన్ 07:** శ్రీ సత్య సాయి జిల్లా అమరాపురం మండలం హలుకూరు గ్రామ నివాసి కరా?టక రాష్ట్రం బెంగళూరు సిటీ కేంద్ర కార్మిక శాఖ అధికారిగా పీణ్యా ఇండస్ట్రియల్ ఏరియా నందు విధులు నిర్వహిస్తున్న వాల్మీకి రాఘవేంద్ర తమిళనాడు రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక కేంద్రం, పట్టణం నీలిగిరి జిల్లాలోని జిల్లా పరిపాలన ప్రధాన పట్టణం ఊటీ నందు 50 మంది ఐఏఎస్ అధికారులతో కూడిన స్టడీ టూర్ అనే అత్యున్నత అధికారుల సమావేశం కు హాజరుకానున్న వారికి ప్రత్యేకంగా ఆయన స్వాగతం పలికారు. ఈ సమావేశం ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సమావేశం అనంతరం ఐదు రోజులపాటు స్టడీ టూర్ ఉంటుందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక సన్నిహితులు, సోదరులు సెంట్రల్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆనంద్ వాల్మీకి ఐఏఎస్, సెంట్రల్ లేబర్ సెక్రెటరీ సుమిత్ర వారికి ప్రత్యేక స్వాగతం పలికినట్లు ఆయన తెలియజేశారు. దేశ అత్యున్నత ఐఏఎస్ అధికారుల సమావేశం నందు భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని బెంగళూరు సిటీ కేంద్ర కార్మిక శాఖ అధికారి పీణ్యా ఇండస్ట్రియల్ ఏరియా అధికారి హలుకూరు రాఘవేంద్ర వాల్మీకి అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆశావహులు



తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు కావడంతో పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. మంత్రివర్గంలో తమ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలని కోరుతూ ఎస్సీ మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. వీరు అంతకు ముందే ఢిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగి వచ్చి సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి తమ వినతిని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానుకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు. తెలంగాణ కేబినెట్‌లో ఇంకా ఆరుగురికి చోటు లభించే అవకాశం ఉండగా, నేడు ముగ్గురిని మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ముహూర్తం ఖరారు అయినట్లు తెలుస్తోంది. దీంతో ఆశావహులు ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటు ఏఐసీసీ పెద్దల ఆశీస్సుల కోసం ప్రయత్నాలు చేశారు.

# బక్రీద్ పురస్కరించుకొని హజరత్ మౌలానా యూసుఫ్ సాబ్ మస్జీద్ లో ప్రత్యేక ప్రార్థనలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరం,కల్లూరు అర్బన్,31వ వార్డ్,హజరత్ మౌలానా యూసుఫ్ సాబ్ మస్జీద్ లో బక్రీద్ పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.ప్రార్థనలకు మత పెద్దలుముఫ్తి ఖలీల్ అహ్మద్ గవర్నమెంట్ ఖాజీ హజరత్ మౌలానా ఇస్మాయిల్ సాబ్,అబ్దుల్ హాక్,మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్,సెక్రటరీలు ఖాసీం మియా, ముల్ల హుసేన్ సాహెబ్,హాజరై ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా కర్నూలు,పాణ్యం ముస్లిం ప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు.హజరత్ మౌలానా యూసుఫ్ సాబ్ మస్జీద్ ను జిల్లాలో అతిపెద్ద మస్జీద్ గా నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు.నిర్మాణం ప్రారంభం నుండి మస్జీద్ లో బక్రీద్, రంజాన్ వంటి పండుగలు సందర్భంగా ప్రత్యేకంగా ప్రార్థనలు జరుగుతున్నట్లు చెప్పారు.మస్జీద్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. అదేవిదంగా ముస్లిం సమాజం సైతం మస్జీద్ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అబ్దుల్ షుకూర్,అబ్దుల్ హమీద్,ఖాజామియ, మహబూబ్ బాషా,నూర్ అహమ్మద్, అబ్దుల్లా,చుట్టుపక్కల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అది ఈటల స్టాండ్.. బీజేపీ స్టాండ్ కాదు

### కాళేశ్వరం అవినీతిపై ఆరోపణలకుపార్టీ కట్టుబడి ఉందని వెల్లడి

కాళేశ్వరం కమిషన్ ఎదుట ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వివరణతో బీజేపీకి సంబంధం లేదని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. కాళేశ్వరం కమిషన్ బీజేపీ వైఖరి ఏమిటని ఈటలను అడగలేదని స్పష్టం చేశారు. “ఈటల స్టాండ్.. బీజేపీ స్టాండ్ కాదు. ఆయన బీజేపీ ఎంపీగా అక్కడ హాజరుకాలేదు. బీఆర్ఎసలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో అదే చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తనకు తెలిసినదేమిటో కమిషన్ ఎదుట చెప్పారు. తప్పు చేయలేదు కాబట్టి ధైర్యంగా విచారణకు వెళ్లారు” అని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళు వచ్చింది నిజమా? కాదా? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తాము చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. కమిషన్‌ను కలుస్తామని, తమ వైఖరి చెబుతామని వెల్లడించారు. చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ బయటికి వచ్చి ప్రాజెక్టు ఎంతవరకు ఉపయోగకరమో చెప్పాలని సవాల్ చేశారు.



# నిందలు.. దందాలు.. చందాలు

తెలంగాణ ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలు కాంగ్రెస్ దుర్మార్గపు పాలనలో మాయమైపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రెజంటేషన్ కంటే ముందు కేటీఆర్ మాట్లాడారు. అంతేకాక తన ‘ఎక్స్’ వేదిక పోస్టుల ద్వారా ఖండించారు. కాంగ్రెస–బీజేపీ కుమ్మక్కై కాళేశ్వరంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికే హరీశ్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చినట్లు వివరించారు. కాంగ్రెస్ పాలనను ‘బీఆర్ఎసపై నిందలు.. కాంట్రాక్టర్లతో దందాలు.. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు చందాలు..’ అంటూ ఎద్దేవా చేశారు. గోదావరి, కృష్ణా?లో ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని గుర్తుచేశారు. పాలమూరు–రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులను 90 శాతం పూర్తిచేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక ప్రాజెక్టులు కడుతున్నా.. ముఖ్యమంత్రి, మంత్రులు, బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ‘గుజరాత్‌లో మోర్బి బ్రిడ్జి కూలి 140 మంది చనిపోయినా ఎన్డీఎసఏ నోరు మెదపలేదు.. బిహార్‌లో నాలుగు రోజులకే బ్రిడ్జి కూలినా ఏ ఏజెన్సీ స్పందించలేదు.. సుంకిశాలలో రిటైనింగ్ వాల్ కూలినా రాదు.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది చనిపోయినా ఎన్‌డీఎసఏ విచారణ చేయలేదు.. కాళేశ్వరం పిల్లర్లు కుంగితే ఏడాదిన్నరగా మరమ్మతులు చేయకుండా రాద్ధాంతం చేస్తున్నారు.’ అని కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్ నూతన భవనం కట్టిన ఎల్ అండ్ టీ సంస్థనే మేడిగడ్డ బ్యారేజీ కట్టిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయ భవనం కట్టింది కూడా అదే సంస్థ అని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రాష్ట్ర రైతులను ఇబ్బందులు పెడుతున్న నేపథ్యంలో జిల్లాలకు వెళ్లి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామన్నారు. మేడిగడ్డ పిల్లర్లకు మరమ్మతులు చేసి రైతులకు నీళ్లిచ్చే అవకాశం ఉన్నా.. కుంటిసాకులతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రజలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 07(పల్లె వెలుగు** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (07.06.2025) శ్రీ పి. వి. ఎ. ప్రసాద్, విజయవాడ వారిచే భక్తిసంగీతం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భక్తిసంగీతం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్ధన, వినాయక కౌత్వం, శ్రీశైలం శివమయం, శంభో శివశంకరా,శివతాండవస్తోత్రం, భో... శంభో, అయిగిరి నందిని తదితర గీతాలకు మాధవి, అనూష, నారాయణమ్మ, కుమారి, సావిత్రి, సుహాసిని, విజయలక్ష్మి సుజాత, శ్యామల, అరుణ, తదితరులు ఆలపించనున్నారు. రెండవ కార్యక్రమంలో భాగంగా శ్రీ విజయ వల్లి భరద్వాజ్, విజయవాడ వారిచే కూచిపూడి న ృత్యం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయక కవచం, మూషికవాహన, నమో నమో నటరాజ, శివుడు తాండవము, శివపంచాక్షరీస్తోత్రం, భ్రమరాంభికా అష్టకం తదితర గీతాలకు సరోజ, యశ్మిత, ప్రణతి, వందన, వర్ష తదితరులు న ృత్య ప్రదర్శనను చేయడం జరుగుతోంది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా



కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో నిర్వహించబడుతున్నాయి. 58 భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు

## ఏపీలో 81 లక్షల మంది నిరక్షరాస్యులు..
## మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు



**విజయవాడ చీఫ్ బ్యూరో జూన్ 7 పల్లె వెలుగు** ఏపీలో 81 లక్షల మంది నిరక్షరాస్యులు.. మంత్రి లోకేశ్ కీలక ఆదేశాలు ఆంధ్రప్రదేశ్ : విద్యాశాఖ సమీక్షలో మంత్రి నారా లోకేశ్ విస్మయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 81 లక్షల మంది నిరక్షరాస్యులు ఉన్నట్లు తేలింది. 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సులో నిరక్షరాస్యులు ఉన్నారు. వయోజనా విద్యా మిషన్ తక్షణం ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే.. 'అందరికీ విద్య (వయోజన విద్య)లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయన్నారు.

## జిల్లా, నియోజకవర్గాల అభివ ృద్ధిపై కార్యాచరణ ప్రణాళికలు వెంటనే అధికారులకు సమర్పించండి: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, చీఫ్ బ్యూరో జూన్, 7 :** నంది పత్రిక ఏలూరు జిల్లాను రాష్ట్రస్థాయిలో అభివ ృద్ధిపథంలో నిలిపేవిధంగా ఏలూరు జిల్లా మరియు నియోజకవర్గాల వారీగా అభివ ృద్ధిపై కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అభివ ృద్ధిపై కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వరా?ంధ్ర-విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వ ృద్ధి రేటు లక్ష్యంగా జిలాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాలలోను మరియు జిల్లాలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, పారిశ్రామికాభివ ృద్ధి, తదితర రంగాలలో సుస్థిరాభివ ృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలతో అభివ ృద్ధి ప్రణాళికలు రూపొందించి సమర్పించాలన్నారు. జిల్లాలో విస్త ృతంగా లభిస్తున్న వనరులు, ఆహార, ఉద్యానవన రంగాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు, జిల్లాను పారిశ్రామికంగా అభివ ృద్ధి చేసేందుకు అనుకూల పరిస్థితులు, తదితర అంశాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు. జిల్లా, నియోజకవర్గాల అభివ ృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు సమర్పించవలసి ఉన్నందున ప్రణాళికలను వెంటనే రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, జిల్లా సహకార అధికారి ఏ. శ్రీనివాస్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ ఎం. ముక్కంటి, వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, డిఎస్ఓ శివరామమూర్తి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు,మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడి రవికుమార్, ప్రభ ృతులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ పట్టణం లో ఘనంగా బక్రీద్ వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 7 పల్లె వెలుగు** త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలను ఆళ్లగడ్డలో ముస్లింసోదరులు ఘనంగా జరుపుకున్నారు.. శనివారం ఉదయం లింగందిన్నె రోడ్డులో ఉన్న ఈద్గాకు చేరుకొని వేడుకలు జరుపుకున్నారు.. స్థానిక మసీదులు, దివ్యజ్ఞాన మందిరం నుంచి ముస్లిం సోదరులు తక్బీర్ చదువుతూ సామూహికంగా ఈద్గా వద్దకు చేరుకున్నారు. ఈ సందరరేగా ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, పాత మసీదు ఇమామ్ హాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ బక్రీద్ పండగ గొప్పదనాన్ని వివరించారు. బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరి%శీ%చుకుంటూ బక్రీద్ జరుపుకుంటున్నమన్నారు. ప్రతి ఒక్కరూ తమకున్నంతలో ఇతరులకు సహాయం చేయాలన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈద్గా వద్ద పట్టణ ఎస్ఐ జయన్న ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.. అలాగే మండలంలోని ఓబులంపల్లి, బాచేపల్లి , కోట కందుకూరు, పెద్ద చింతకుంట, పెరాయిపల్లి తదితర గ్రామాలలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్త మసీదు ఇమామ్ హాజీ నయీముల్లా, ఆళ్లగడ్డ ముస్లిం వెలేఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, తాలూకా అధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష, ముస్లిం పెద్దలు జమాల్ వలి, హుస్సేన్ భాష, మహబూబ్ బాషా, చాక్లెట్ భాష , హకీమ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న చమర్తి.

### బండలాగుడు పోటీలను ప్రారంభించిన చమర్తి.





**ఒంటిమిట్ట పల్లె వెలుగు జూన్ 7** ఒంటిమిట్ట మండలం కోన రాచపల్లి గ్రామస్తులు ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి త ృతీయ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు కి గ్రామస్తులు, తెలుగు తమ్ముళ్ల, దుశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన జోడెద్దుల బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు అక్కడ ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలకు మొదటి బహుమతిగా జగన్మోహన్ రాజు 50,000 వేల రూపాయలు ప్రకటించారు. రెండవ బహుమతిగా గీతాంజలి విద్యాసంస్థల అధినేత గీతాంజలి రమణ 40,000, మరియు ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి మరియు ఎస్వీ రమణ వారిరువురూ కలిపి మూడో బహుమతిగా 30,000 వేల రూపాయలు ప్రకటించారుఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, గీతాంజలి రమణ,ఎస్ వి రమణ,బొబ్బిలి రాయుడు, నందలూరు క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్,రమణ, మాజీ సర్పంచ్ బాలి పోగు సుబ్బయ్య, మాజీ సర్పంచ్ భాష, ఎస్ మస్తాన్, ముద్దు క ృషా?రెడ్డి, దేవగిరి సుబ్బ నరసయ్య, సగినాల నరసింహులు, వెంకట రమణ, బన్నీ, సుబ్బానాయుడు, మహేష్ నాయుడు,సుబ్రహ్మణ్యం నాయుడు,పరుశురాం నాయుడు, పలువురు టిడిపి ముఖ్యనాయకులు, మహిళలు, గ్రామస్తులుకార్యకర్తలు పాల్గొన్నారు

## షైనింగ్ స్టార్ అవార్డ్స్ ను కైవసం చేసుకున్న శ్రీ నలంద విద్యార్థులు











**సిద్దవటం పల్లె వెలుగు జూన్ 7** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన షైనింగ్ స్టార్ అవార్డ్స్ కు శ్రీ నలంద పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయినట్లు పాఠశాల ఏవో లక్ష్మణస్వామి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనపరచి విద్యార్థులు షైనింగ్ సార్ అవార్డుకు ఎంపికవడం చాలా సంతోషకరమన్నారు. అందులో పి. చంద్రిక 590, వి. నిత్య 580, డి.భాగ్యలక్ష్మి సాయి 579 మార్కులు సాధించి షైనింగ్ స్టార్ అవార్డ్స్ కు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలానికి ప్రభుత్వం ఆరు అవార్డులను ప్రకటించగా అందులో శ్రీ నలంద పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం ఆనందాయకమన్నారు. ఈ ముగ్గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి జ్ఞాపికతో పాటుగా 20 వేలు నగదు బహుమతి, ప్రశంశాపత్రాన్ని ప్రభుత్వం తరపున అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఎమ్మిగనూరు పట్టణంలోని వార్డుల్లో త్రాగునీరు

## దాహార్తిని తీర్చండి న్యాయవాదితిమ్మప్ప



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 7** ఎమ్మిగనూరు పట్టణం లో నాలుగు రోజుల నుండి మున్సిపల్ వారు త్రాగు నీటిని వదలకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఎమ్మెల్యే మంచి నీటి సమస్యను పరిష్కరించాలని న్యాయవాది,సామాజిక ఉద్యమ కార్యకర్త అడ్డాకుల తిమ్మప్ప నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పట్టణం లో అనేక వార్డుల్లో త్రాగునీరు కొళాయి ల ద్వారా వదలకపోవడంతో ప్రజలకు త్రాగునీరు లేక అనేక అవస్థలు పడుతున్నారు అని, మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడం మూలంగా మంచి నీటి సరఫరా పూర్తి గా ఆగిపోయిందని అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం వలన టీచర్స్ కాలనీ,ఎస్సీ కాలనీ,కలుగొట్ల రోడ్,శాంతి నగర్, ఎన్టీఆర్ కాలనీ,ముగతి పేట, సోగనూర్ రోడ్ ఇలా దాదాపు పట్టణం అంతా త్రాగు నీటి సరఫరా సమస్యను ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే వెంటనే ఈ సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చాలని కోరారు.లేని పక్షంలో ప్రజలు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడి చేస్తారని హెచ్చరించారు.

## స్మ ృతి వనం సమీపంలో రోడ్డు ప్రమాదం. బైకును ఢీ కొన్నగుర్తు తెలియని వాహనం.





**ఆత్మకూరు,జూన్,7 పల్లె వెలుగు** ఆత్మకూరు వెలుగోడు రహదారిలో స్మ ృతి వనం సమీపంలో బైక్ మీద ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులను ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వెలుగోడు గ్రామానికి చెందిన సనా ఉల్లా ,సమీర్ వయసు 20 సంవత్సరముల కలిగిన ఇద్దరు యువకులు మ ృత్యువాత చెందారు.మరొక యువకుడు కు తీవ్ర గాయాలు అవ్వడంతో ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న వెలుగోడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## బాదిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

### కేవలం గంటల వ్యవధిలో
### మెరుగైన వైద్యం కోసం రూ.3,20 లక్షల ఎల్ వో సి మంజూరు



**నూజివీడు చీఫ్ బ్యూరో ,జూన్7 పల్లె వెలుగు** అపత్కాలంలో నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గ ృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరపల్లి మండలం కొత్త ఈదర గ్రామానికి చెందిన డి,రామారావు కుటుంబానికి రూ,1 లక్ష , చాట్రాయి మండలం పోతన పల్లి గ్రామానికి చెందిన డి, సావిత్రి, కుటుంబానికి, రూ,70 వేల, కామవరపు కోట గ్రామానికి చెందిన కె, వీరయ్య కుటుంబానికి రూ,1.50 లక్ష,చొప్పున మొత్తం రూ,3,20,లక్ష ఎల్ ఓ సి పత్రాలు అందించిన మంత్రి కొలుసు పార్థసారథి,పలు ప్రాంతాలకు చెందిన ముగ్గురు కుటుంబ సభ్యులు తాము అనారోగ్యంతో ఆర్థికంగా బాధ పడుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం ఆర్థికసహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ద ృష్టికి తీసుకురాగా కేవలం కొన్ని గంటల్లో శనివారం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,3.20 లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందరరేగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు ఆపదలో ఉన్న మా కుటుంబాలను దేవుడి లా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని తమ హర్షాన్ని క ృతజ్ఞతను తెలియజేసారు,

# బక్రీద్ పండగ సందర్భంగా మేఘ రక్తదానం





**రాజుపాలెం మండలం పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 7** బక్రీద్ పండగ సందర్బంగా కొర్రపాడు గ్రామం లొ తలసేమియా చిన్నారుల కోసం ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం నిర్వహించడం జరిగింది ..ఈ రక్తదాన శిబిరంలో 25 మంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మహబూబ్ షరీఫ్. పిర్ షాహిద్, జిలన్ బాషా, బాబా ఫక ృద్దీన్ (దత్తు), ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కవిత మేడం గారు అలాగే బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సిస్టర్ స్వర? . బ్రదర్ రామక ృష?, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది... ఈ రక్తదాన శిభిరం %చీఎఎ% ఫంక్షన్ హాల్ లొ నిర్వహించడనికి సహకారం అందించిన హుస్సేన్ వల్లి అన్న గారికి, ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన రక్తదాతలు అందరికి ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ (ఫౌండర్) మహమ్మద్ ఉమర్ రక్తాదాతలు అందరికి



హ ృదయపూర్వక క ృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది .... రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం జై రక్తదాత జై జై రక్తదాత..

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు విద్యార్థులు సీట్లు ఖరారు చేసుకోవాలి

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 7 , పల్లె వెలుగు** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు విద్యార్థులు వెంటనే సీటును ఖరారు చేసుకోవాలని డా. బీఆర్ అంబేద్కర్ గురుకులాల సమన్వయ అధికారి ఎ.మురళి క ృష? ఒక ప్రకటనలో తెలియజేశారు ఇటీవల 5వ తరగతి , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు జరిగిన పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు పొందిన వారికి ఎంపిక ప్రక్రియ జరుగుతోందని తెలియజేశారు. ఎంపికైనవారి రిజిస్టర్ మొబైల్ నెంబరుకు మెసేజ్ వచ్చిన వెంటనే ఆయా పాఠశాలకు, కళాశాలకు వెళ్లి సీటును ఖరారు చేసుకోవాలని తెలియజేశారు.

# ఏలూరులో ఈనెల 9వ తేదీన 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం

## 10వ తరగతి, ఇంటర్ లో ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన వారికి సన్మానం, నగదు పురస్కారం- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరు, చీఫ్ బ్యూరో జూన్, 7 పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన వారిని 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం ద్వారా సన్మానించి, నగదు పురస్కారం అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో 10వ తరగతి, ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన వారిని 'షైనింగ్ స్టార్స్' కార్యక్రమం ద్వారా సన్మానించడం జరుగుతుందని, కార్యక్రమం ఈనెల 9వ తేదీ ఉదయం 9. 30 నిలకు ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, జిల్లా మంత్రులు కొలుసు పార్థసారధి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. కార్యక్రమ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ డిఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఏలూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో 83. 33 శాతం అంతకు మించి మార్కులు సాధించిన వారిలో మండలం నుండి 6గురు చొప్పున 163 మంది విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని, అదేవిధంగా జిల్లాలోని ప్రభుత్వ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన 34 మంది విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్, 20 వేల రూపాయల నగదు బహుమతి అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డీఈఓ వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్షా అభియాన్ ఏపి సి పంకజ్ కుమార్, విద్యా శాఖ ఏడి ఎం. వెంకటప్పయ్య, ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, జిల్లా సహకార అధికారి ఏ . శ్రీనివాస్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ ఎం. ముక్కంటి, వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, డిఎస్ఓ శివరామమూర్తి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు,మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడి రవికుమార్, డిఎస్ డి ఓ శ్రీనివాసరావు, ప్రభ ృతులు పాల్గొన్నారు.



## పవిత్రమైన బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన కే ఎండి ఫారుక్

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 7** పవిత్రమైన బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగశ్వర్ రెడ్డి ని గౌరవప్రదంగా కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన టీడీపీ మైనారిటీ నాయకులు. మన మీడియా సంస్థల చైర్మన్ కేఎండి ఫరూక్.జమియా మసీదు కమిటీ సభ్యులు కేఎండి చాంద్ బాషా.అడ్వకేట్ నూర్ మహమ్మద్. కేఎండి ఉమ్మర్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరు చీఫ్ బ్యూరో,జూన్ 8: పల్లె వెలుగు** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల ద ృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) సేవలను యధావిధిగా సోమవారం (09-06-2025) జిల్లా స్థాయిలో ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం తో పాటు, జిల్లాలోని మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం వికేంద్రీకరించినందున ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో కూడా నేరుగా సమర్పించు కోవచ్చునన్నారు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: %ష్ట్రజూం://ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వినియోగించుకోవచ్చునన్నారు. ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, ?? 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు.. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పుష్పవతికి, బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు



**నందవరం పల్లె వెలుగు జూన్ 7** బక్రీద్ పండుగ సందర్భంగా నందవరంలో జామియా మసీద్ ముస్లిం పెద్దలు కమిటీ సభ్యులు కలిసి కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు. గౌడ్ కర్నూల్ జిల్లా మాజీ జడ్పీ వైఎస్ చైర్మన్ పుష్పావతి కి. శాలువా కప్పి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## యోగాభ్యాసంతో మానసిక వికాసం

**- ప్రతిఒక్కరూ యోగాంధ్రను సద్వినియోగం చేసుకోవాలి**

**- యోగాసనాలను ఆచరిస్తూ ఆరోగ్య ఆంధ్రలో భాగస్వాములుకావాలి**

**- ఈ నెల 8న హరిత బెరం పార్కులో ప్రత్యేక యోగాసనాల కార్యక్రమం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 7 పల్లె వెలుగు** భారతీయ వారసత్వ సంపద అయిన యోగాభ్యాసంతో మానసిక వికాసం సొంతమవుతుందని.. ప్రతిఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో పాల్గొని యోగాసనాల సాధనను నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర సాకారం దిశగా వడివడిగా అడుగులేస్తూ ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటోందన్నారు. 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్ సరళ యోగాను రోజూ ఆచరిస్తూ జీవితాంతం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండొచ్చని.. ప్రతి వర్గాన్ని యోగాంధ్రలో భాగంచేసే లక్ష్యంతోనే థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని.. ఇందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో ఇప్పటికే గాంధీ హిల్, పవిత్ర సంగమం పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 8వ తేదీ ఆదివారం క ృష్ణా?నదీ తీరంలోని బెరం పార్కులో ప్రత్యేక యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వివరించారు. యోగా ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

**బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో 18వ రోజు కార్యక్రమం:** జిల్లాలో కనీసం పది లక్షల మందికి యోగాసనాలను నేర్పే లక్ష్యంతో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక యోగా ట్రైనర్లతో పెద్దఎత్తున యోగాసనాల శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. విజయవాడలోని బీఆర్టీఎస్ యోగా స్ట్రీట్‌లో ఆయుష్, జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం 18వ రోజు యోగాసనాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. యోగా ఔత్సాహికులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అర్బన్ పీహెచ్‌సీల వైద్యాధికారులు, నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, డా. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త డా. జె.సుమన్, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలలో విశ్వసనీయత ఎంత ముఖ్యమో పాలనా వ్యవస్థ జవాబుదారీతనం కూడా అంతే అవసరం.



## ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా, డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్ఫోర్స్మెంట్ పై దృష్టి సారిస్తాం. లక్ష ప్రాంతాలలో 2 కోట్లకు పైగా భాగస్వాములతో యోగాంధ్ర కార్యక్రమంతో ఆరోగ్యాంధ్ర దిశగా అడుగులు కూటమి ప్రభుత్వం 1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని నివేదిక రూపంలో వెల్లడించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.

**విజయవాడ చీఫ్ బ్యూరో జూన్ 7 పల్లె వెలుగు**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, శనివారం విజయవాడ లోని ఓ హెూటల్లో మీడియా మిత్రులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య శాఖ లో చోటు చేసుకుంటున్న మార్పులు మరియు ప్రగతికి కారణమైనటువంటి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అధికారులకి, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే మరియు వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సర కాలం పాటు కూటమి ప్రభుత్వం ఎంతో జవాబుదారీతనంతో వ్యవహరించిందన్నారు. అందులో భాగంగానే వైద్య శాఖలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు గల సిబ్బంది సహకారంతో తులనాత్మక, గుణాత్మక, సకారాత్మక మార్పులు తీసుకురాగలిగామని , తద్వారా ప్రజలకి అందుతున్న నాణ్యమైన సేవలు మౌలిక సదుపాయాల కల్పన, దయాగ్నస్టిక్ పరికరాల పెంపు, సమయానికి డ్యూటీకి రావడం, పేషంట్ల పట్ల నిబద్ధతగా వ్యవహరించడం వంటి అంశాలే దీనికి ప్రమాణం అన్నారు. అంతే కాకుండా 2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 30కి పైగా పథకాల్ని అమలు చేసిన తీరు, సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100 కోట్లను ప్రోత్సాహక బహుమతిగా విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిబద్ధత, పథకాల అమలులో అవలంబించిన విభిన్న వైఖరికి కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సహకమే నిదర్శనమన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందించడానికి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆలోచనల మేరకు దేశవ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కేవలం 3,000 మందిరాల్ని మాత్రమే నిర్మించిందని, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 3,318 భవనాల నిర్మాణాలకు కేంద్ర అనుమతి పొంది రూ.1,065 కోట్లతో నిర్మాణ పనులను చేపట్టారని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రజారోగ్యానికి మేలు చేసే క్రిటికల్ కేర్ బ్లాకులు గత ప్రభుత్వ హయాంలో 14 మాత్రమే మంజూరు కాగా, కూటమి ప్రభుత్వం అదనంగా మరో 10ని సాధించిందని మంత్రి తెలిపారు. ఈ విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ బ్లాకులపై ఇప్పటి వరకు అయిన రూ.90 కోట్ల ఖర్చులో కూటమి ప్రభుత్వం గత ఒక ఏడాదిలోనే రూ. 62 కోట్లు ఖర్చు చేసి తన విశిష్టతను చాటుకుందని మంత్రి వివరించారు. రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, కూటమి ప్రభుత్వ ఒక ఏడాదిలోనే అటువంటి మరో 13 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. సర్వజనాసుపత్రుల్లో ఈ సామర్థ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలో 3,200లకు పైగా ఆధునిక పరీక్షా పరికరాల్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. రోగ నిర్ధారణ పరీక్షల్ని ప్రజల ఇంటి వద్దే చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రభావంతమైన చర్య చేపట్టిందని, ఇందులో భాగంగా 104 సంచార వైద్య వాహనాల ద్వారా ఇళ్ల వద్దనే 47 పరీక్షలు చేస్తారని, ఈ దిశగా పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయబోతున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. క్యాన్సర్ మరియు గుండె జబ్బుల నివారణకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యల్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. అదే రీతిన నవ సమాజ స్థాపనకు ప్రధాన కారకులయ్యే స్కూలు విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని ముందుగానే గుర్తించి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్క్రీనింగ్ కార్యక్రమాలు మంచి ఫలితాల్నిస్తున్నాయని మంత్రి వివరించారు.

ఈ సమావేశంలో భాగంగా సంవత్సర కాలం పాటు వైద్య రంగంలో కూటమి ప్రభుత్వం చేసిన క ృషి వలన వచ్చిన మార్పులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నివేదిక వెల్లడించడం జరిగింది. అందులోని ముఖ్యంశాలు:

1) ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సిబ్బంది హాజరు 2023-24లో నమోదైన దానికంటే గతేడాదిలో 7.42 శాతం నుండి 14.20 శాతానికి పెరిగింది.

2) సిబ్బంది హాజరు మెరుగవడంతో ఓపీ సేవలు 8 శాతం, ఐపి సేవలు 17.61 శాతం మేరకు పెరుగుదల.

3) రోగ నిర్ధారణ పరీక్షల్లో 7.20 శాతం వ ృద్ధి నమోదు.

4) ఈ మార్పుల కారణంగా ప్రభుత్వాసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం భారీగా పెరిగినట్లు ఐవిఆర్‌యస్ సర్వేల్లో వెల్లడైంది.

5) ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది కొరతను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం 8,619 నియామకాల్ని చేపట్టి 2,362 వైద్యుల్ని, 209 ఇతర సిబ్బందిని ఇప్పటికే నియమించింది

6) ఎన్సీడీ 3.0 సర్వేలో భాగంగా రాష్ర'ంలో 18 ఏళ్ల వయసుకు మించి ఉన్న 4.1 కోటి జనాభాలో 2.71 కోట్ల మందికి నోటి, రొమ్ము, గరాశేయ ముఖద్వార క్యాన్సర్ కు సంబంధించి స్క్రీనింగ్ చేయడం జరిగింది.

7) రాష్ట్రంలోని 69 లక్షల మంది స్కూలు విద్యార్థుల్లో 58 లక్షల మందికి వివిధ లోపాల్ని గురించి సర్వే చేశారు.

8) గుండె పోటు వచ్చిన వారికి అత్యంత కీలకమైన మొదటి గంటలో టెనెక్టిప్లేస్ అనే ఇంజక్షన్ ఇచ్చి స్టెమీ ప్రోగ్రాం కింద 2,650 మంది విలువైన ప్రాణాల్ని రక్షించడం జరిగింది.

గత ప్రభుత్వ పాలన వలన ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, వారి వైఖరి హామీలు గాంబీర్యం ...అమలులో డొల్లతనం అన్న రీతిగా సాగిందని, దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధుల దారి మళ్లింపు, రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకపోవడం వంటి చర్యలతో ప్రజారోగ్య రంగం పలు సమస్యలపాలైందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. రూ.8,400 కోట్ల ఖర్చుతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఒకే సారి నిర్మిస్తామంటూ డ్రామాలు చేసి, అధికారం నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేసిందని, అదే రీతిన రూ.12,000 కోట్ల ఖర్చుతో నాడు-నేడు కార్యక్రమంపై నానా హంగామా చేసి పదవి నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి సూచనల మేరకు జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాల్లో 2 కోట్ల పైగా భాగస్వాములతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ ను సాధించే దిశగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు , రానున్న కాలంలో డిజిటల్ ఆరోగ్య సేవలు, కల్తీలేని ఆహార పదార్థాలు మరియు నాణ్యమైన మందుల్ని ప్రజలకు సరఫరా చేసేందుకు ఎనోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టం చేసే విషయంపై ద ృష్టి సారిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు



# త్యాగానికి ప్రతీక బక్రీద్





## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**పల్లె వెలుగు (ఆమనగల్లు):** త్యాగానికి ప్రతీక బక్రీద్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బక్రీద్ వేడుకలు శనివారం మండల వ్యాప్తంగా ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఆమనగల్లు పట్టణంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొనే పండుగల్లో బక్రీద్ అని ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. త్యాగం, సహనం, బక్రీద్ పండుగ ఇచ్చే సందేశమన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు.

ఈ పండుగ సోదర భావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ముస్లీంలు ఉదయం నుంచే ఆనందోత్సాహాలతో మసీదులు, ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక పార్ధనలు చేశారు. ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంకలు తెలుపుకున్నారు. ఈ సందరరేగా మెకానిక్ బాబా తమ ఇంట్లో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెనార్టీ నాయకులు మెకానిక్ బాబా, మహ్మద్ మాసూం, సయ్యద్ ఖలీల్, ఖాధర్ ఖాద్రీ, ఖాధర్, కరీం, రహీం, ఆలీం, ఫరీధ్, కలీం,హఫీజ్, వివిధ పార్టీ నాయకులు పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులు యాట నర్సింహ్మా, జగన్, మానయ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ మండల అధ్యక్షుడు మండ్లీ రాములు, సీనియర్ నాయకులు విజయ్ నాయక్, కృషా?నాయక్, శివలింగం, అప్పం శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, ఎంగలి ప్రసాద్, విజయ్ రాథోడ్, శ్రీనునాయక్, బద్దీ వెంకటేష్, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బ్యారేజీ లో ఆరుగురు యువకుల గల్లంతు





## కొనసాగుతున్న సహాయక చర్యలు

**భూపాలపల్లి జూన్ 07 పల్లె వెలుగు** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ ప్రాజెక్టులో స్నానానికి వెళ్లిన ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి%ూ% అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగురు, కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు శనివారం సాయంత్రం మేడిగడ్డ బ్యారేజ్ గోదావరి నదిలో స్థానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతు అయ్యారు. అంబటిపల్లి గ్రామానికి చెందిన పట్టి వెంకటస్వామి ఇద్దరు కుమారులు పత్తి మధుసూదన్ (18),పట్టి శివ మనోజ్ (15), తోకరి రాజు కుమారుడు తొగరి రక్షిత్(13), కర్నాల సమ్మయ్య కుమారుడు కర్నాల సాగర్ (16), కొర్లకొండ గ్రామానికి చెందిన పండు (18), రాహుల్ (19), 8 మంది యువకులు గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లారు. గోదావరి స్నానానికి వచ్చి గల్లంతు కావడం జరిగింది. సంఘటన స్థలాన్ని మహాదేవపూర్ ఎస్ఐ పవన్ కుమార్ పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుంది. మెరిగడ్డ బ్యారేజ్ నిర్మాణ సమయంలో తీసిన పెద్ద మడుగులో నీళ్లు ఉన్నాయి. ఆ నీటిలో స్నానం చేయడానికి వెళ్లిన యువకులు ప్రమాదవశాత్తు అందులోనే మునిగిపోయారు. ఆరుగురు నీటిలో గల్లంతుగా మరో ఇద్దరు యువకులు ప్రాణాలతో బయటపడ్డారు. గల్లంత యిన ఆరుగురు యువకులు మరణించినట్లుగానే భావిస్తు న్నారు. మ ృతదేహాల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు గోదావరి నది తీరంలో యువకుల కుటుంబ సభ్యుల రోదనలు ఈ ప్రాంత ప్రజలను మనోవేదనకు గురి చేస్తున్నాయి. సరదాగా స్నానానికి వెళ్లిన యువకులు చివరకు గల్లంతై మ ృత్యు ఒడిలోకి వెళ్లడంతో తీవ్ర విశాదం నెలకొంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే గతంలో కనివిని ఎరుగని రీతిలో జరిగిన సంఘటన సంచలనంగా మారింది.

## హనుమాన్ మందిరం శిఖర మరియు ధ్వజ స్తంభ ప్రతిషా'పన కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు



**పల్లె వెలుగు /జహీరాబాద్:** ఈరోజు న్యాలకల్ మండలం లోని మెటల్ కుంట గ్రామం లో హనుమాన్ మందిరంలో జరిగిన ధ్వజ స్తంభ శిఖర ప్రతిషా'పన కార్యక్రమం లో పాండురంగ రెడ్డి ,రాజేందర్ రెడ్డి గార్ల మరియు గ్రామస్థుల ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ గారు ఝరాసంగం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశం గారు కేతకీ సంగమేశ్వర మాజీ చైర్మెన్ నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ లు ప్రభు పటేల్ గారు , శ్రీనివాస్ రెడ్డి గారు , బస్వరాజు గారు,అమిత్ కుమార్ గారు, జగదీష్ గారు , నాయకులు అక్షయ్ దేశ్ పాండే గారు గ్రామస్తులు రాజేందర్ రెడ్డి ,పాండు రంగా రెడ్డి అరుణ్ రెడ్డి , సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. .



## గోదావరిలో ఈత కొట్టడం ఫోటోలు వీడియోలు తీయడం నిషేధం

### ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర



**భూపాలపల్లి జూన్ 07 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఈత కొట్టడం, ఫోటోలు,వీడియోలు తీయడంపై నిషేధం విధించినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర తెలిపారు.శనివారం గోదావరి నదిలో ఈత కొట్టడానికి వెళ్లి ఆరుగురు విద్యార్థులు గల్లంతైన సంఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. గోదావరి నదిలో ఈత కొట్టడం, ఫోటోలు దిగడం,సోషల్ మీడియా కోసం వీడియోలు తీయడం, రీల్స్ రూపొందించడం వంటివి ప్రమాదకరమైన చర్యలుగా మారుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణాలను రక్షించే ఉద్దేశంతో ఈ కార్యకలాపాలపై నిషేధం విధించబడినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత రీల్స్ కోసం తీయు వీడియోలు ప్రమాదకరంగా మారుతున్నాయని, అవి ప్రమాదాలకు దారి తీసి ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిపారు. నిషేధ సమాచారం ప్రజలకు తెలిసేలా విస్త ృతంగా టామ్ టామ్ వేయించాలని, పటిష్ట గస్తీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఈత కొట్టడం, వీడియోలు తీయడం పూర్తిగా నిషేధించబడినదని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి గోదావరి, చెరువులు, కాలువలు వంటి వాటిలో ఈతకు వెళ్లడం, ఫోటోలు దిగడం, వీడియోలు తీయడం వంటివి నిషేదమని ప్రజలు గమనించాలని ఆయన స్పష్టంచేశారు. నిబంధనలను ఉల్లంఘించిన ఉన్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు ప్రాణాలు కాపాడుటలో యంత్రాంగం జాగ్రత్తగా ఉండాలని, భద్రతా నిబంధనలను పాటించాలని సూచించారు.

## విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లి శాస్త్రవేత్త ల ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**సిరివెళ్ల పల్లె వెలుగు** సిరివెళ్లమండలం బోయలకుంట్ల, గుండంపాడు, గంగవరం గ్రామాలలో క ృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లి శాస్త్రవేత్త ల ఆధ్వర్యంలో వికసిత క ృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు %ఐతీ% వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం, ప్రస్తుతం పంటల్లో వేయాల్సిన ఎరువుల మోతాదు ను, విత్తన శుద్ధి ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు %ఐతీ% వెంకటేశ్వర్లు, క ృషి విజ్ఞాన కేంద్రం యాగంటి పల్లి శాస్త్రవేత్తలు క ృష?మూర్తి మరియు ఆదినారాయణ , డిడిఏ చెన్నయ్య , మండల వ్యవసాయ అధికారి సుధాకర్ గారు, జిల్లా వనరుల కేంద్రం ఏవో చంద్రశేఖర్ ఉద్యాన శాఖ అధికారి దివ్య ఆత్మ ఏటీఎం హరిబాబు ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పవిత్రమైన బక్రీద్ పండుగ

### టిడిపి మండల అధ్యక్షులు దేశాయ్ గురురాజ్ కి శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు,



**నందవరం పల్లె వెలుగు జూన్ 7** పవిత్రమైన బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని నందవరం మండలం టిడిపి అధ్యక్షులు దేశాయి గురు రాజ్ ని గౌరవప్రదంగా కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన టీడీపీ మైనారిటీ నాయకులు. మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఈత, తాటి చెట్లను నరికితే కఠిన చర్యలు




**పల్లె వెలుగు (ఆమనగల్లు):** ఆమనగల్లు పరిధిలోని నాలుగు మండలలు ఉన్న కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల గ్రామ శివారులో ఈత,తాటి చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవు అని ఎక్సైజ్ సీఐ బాధ్యనాథ్ చౌహాన్ అన్నారు. వీటి నుంచి వచ్చే కల్లును గౌడ కులస్థులు విక్రయించి జీవనోపాధి పొందుతుంటారు. తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారం ఆ చెట్లను నరకడం నేరమన్నారు. సొంత భూమిలో తాటి,ఈత చెట్లు ఉన్నా వాటిని తొలగించడానికి ఎక్సైజ్ శాఖ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి. మొదట ఎక్సైజ్ జిల్లా శాఖ అధికారి అనుమతికి దరఖాస్తు చేసుకోవాలి. కలెక్టర్ పర్యవేక్షణలో ఉన్న త్రిసభ్య కమిటీ సభ్యులు ఆ దరఖాస్తును, స్థలంలో ఉన్న చెట్లను పరిశీలించి కలెక్టర్ కు నివేదిక అందజేస్తారు. కలెక్టర్ అనుమతితో తొలగించే ఒక్కో చెట్టుకు రూ.1968/– రుసుం ప్రభుత్వానికి చెల్లించడంతోపాటు ఎక్సైజ్ అధికారులు సూచించిన ప్రాంతాల్లో కొత్తగా ఆ రకం చెట్లను నాటాలి. ఎక్సైజ్ శాఖ అనుమతి లేకుండా చెట్లను తొలగిస్తే మొదటి తప్పుగా మూడు నెలల జైలు శిక్ష, రెండో సారి తొలగిస్తే ఆరు నెలల జైలు శిక్ష, జరిమానాను కోర్టు విధించే అవకాశముందని తెలిపారు. ఎవరైనా ఈత, తాటి చెట్లను నరకటం మీరు చూస్తే ఆమనగల్లు ఎక్సైజ్ శాఖ ఈ నంబర్లకు 8712658742, 9000571671 సంప్రదించండి అని అన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**పల్లె వెలుగు (ఆమనగల్లు):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు వీటాయిపల్లిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పర్వతాలు, రవీందర్, గాస్య నాయక్ శనివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. లబ్ధిదారులు నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని అన్నారు. ప్రజాపాలనలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇళు ్ల వస్తాయని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. దశల వారీగా అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రాభివ ృద్ధికి, పేదరిక నిర్మూలనకు సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సాహసోపేతమైన నిర?యాలు తీసుకుంటున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, పర్వతాలు, రాగ్య నాయక్, శారద, వెంకటేశ్వరరెడ్డి, తిరుమలేష్, జంగయ్య, కీమా నాయక్ రాజేష్ తదితరులున్నారు.



# తోటి జర్నలిస్టు వి6 రమేష్ కుటుంబానికి చేయూత అందించిన తోటి జర్నలిస్టు మిత్రులు





## యూనియన్ లకు అతీతంగా రూ. 35,500 ఆర్థిక సాయం అందజేత

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 7:** ములుగు జిల్లా కేంద్రం లో వి6 ఛానల్ లో రిపోర్టర్గా పనిచేస్తున్న ఇంచర్ల గ్రామానికి చెందిన కుంచం రమేష్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, ములుగు జిల్లా లో వివిధ పత్రికలు, ఛానల్స్ లో పనిచేస్తున్న తోటి జర్నలిస్టులు రమేష్ కుటుంబానికి చేయూత అందించేందుకు యూనియన్స్ కి అతీతంగా ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం జర్నలిస్టులు రమేష్ స్వగ్రామమైన ఇంచర్ల కి చేరుకొని ముందు గా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆనంతరం జర్నలిస్టులు రమేష్ కుటుంబ సభ్యులకు రూ. 35,500 / ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్బంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ... రమేష్ కుటుంబానికి ప్రభుత్వ పరం గా, ప్రెస్ అకాడమీ తరుపున ఆదుకునే విదంగా చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. అందుకు కావాల్సిన పత్రాలను సైతం యూనియన్ నాయకులు రమేష్ కుటుంబం నుండి సేకరించారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఎండీ. షఫీ అహ్మద్, బేతి సతీష్ యాదవ్, జంగిలి కోటేశ్వరరావు, దూడబోయిన రాకేష్, గాదం దేవేందర్, పోలోజు రామ్మూర్తి, గుడ్ల రాజు, బైకని నట్రాజ్, మాట్ల సంపత్, ఎనగందుల కొమురయ్య, కోరే అరవింద్, బానోత్ వెంకన్న కునూరు మహేందర్, సంగ రంజిత్, మారుతి రాజు, ఆవుల వెంకన్న, సంజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకు అరుదైన గౌరవం

### ఎన్ హెచ్ ఆర్ సి. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా దాసరి ఆదినారాయణ

### జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాడబోయిన మహేందర్ యాదవ్

### నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య





**మహబూబాబాద్ టౌన్:( పల్లె వెలుగు ) జూన్ 07:** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా సిరోల్ మండలానికి చెందిన దాసరి ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కురవి మండలానికి చెందిన తాడబోయిన మహేందర్ యాదవ్ ను నియమించారని రాష్ట్ర కమిటీ సభ్యులు గంట హరీష్ కుమార్ తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలమైన లీగల్ ప్రొసీజర్, ప్రోటోకాల్ సిస్టంతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పని చేయాలని ఆయన సూచించారు. ఈ సందఠరేగా మానుకోట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియామకమైన దాసరి ఆదినారాయణ, తాడబోయిన మహేందర్ యాదవ్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తోట రాజయ్య, పాముల నారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు గంట హరీష్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని కమిటీలను పూర్తిచేస్తామని వారు పేర్కొన్నారు. వీరి నియామకంతో మహబూబాబాద్ జిల్లాలోని మేధావులు, విద్యావంతులు, సామాజిక ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నారు.

# ఖమ్మం జిల్లాలో మహిళ ఎస్సై పై దౌర్జన్య సంఘటన

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రకటన

**ఖమ్మం జిల్లా న్యూస్(పల్లె వెలుగు ) జూన్ 7 :**
కల్లూరులో మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తుల ఘటనపై ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఉదంతంలో విధి నిర్వహణలో గల కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ హరితతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సీపీ తెలిపారు. మొత్తం ఘటన పూర్వాపరాలను ఆయన వివరించారు. తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావుతో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హోటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారు. దీంతో తమకు అందిన ఫిర్యాదుపై పోలీసులు క్రైం నెం. 102/2025 ద్వారా 329(4), 296( బి), 79, 189 (2) %తీ/ష% 190 బి ఎం ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా ఘటనా ప్రాంతానికి ఎస్ఐ వెడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న రాయల రామారావు తన అనుచరులతో మళ్లీ హోటల్ వద్దకు వచ్చి సాక్షులుగా ఉన్న హోటల్ సిబ్బందిని, యజమానిని బెదిరింపులకు గురి చేశాడు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హోటల్ నడవనివ్వనని హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్ఐ హరిత తన సిబ్బందితో హోటల్ వద్దకు వెళ్ళారు. ఈ సందఠరేగా తన ఎదురుగానే రాయల రామారావు ఏ రాముతో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తుండగా, వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్ఐ వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో రాయల రామారావు ఏ రాము, అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకపరుస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని సీపీ సునీల్ దత్ తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు సి ఆర్ . నంబర్ -103/2025 యూ 1 ఎస్ 74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 బి ఎం ఎస్ . సెక్షన్7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం పదిమందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందితుడు రాయల రామారావుతో పాటు మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావుపై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని కూడా సీపీ ఈ సందఠరేగా తెలిపారు.



**పోక్సో కేసులో ఒకరి అరెస్ట్:** కాగా చింతకాని మండల పరిధిలోని గ్రామంలోని ఒక మైనర్ బాలికను వేధించిన కేసులో ఒకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం అర్బన్ మండలం, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నిందితుడు షేక్ ఇరానీ పై చింతకాని పోలీస్ స్టేషన్ లో ఈమేరకు %జతీ% సి ఆర్ . నెంబర్.158/25,%ఖ%/ ఎస్.329(4),74,75,64 ఆర్/ డబ్ల్యు .62 బి ఎం ఎస్ , సెక్షన్.12 %ఽ% 8 పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితున్ని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వైరా సీఐ సాగర్ తెలిపారు.

# ఎవరిని పడితే వారిని చేర్చుకోవద్దు

### ముందు పార్టీ కేంద్ర కార్యాలయానికి సమాచారమివ్వండి

### టీడీపీ నేతలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా స్పష్టీకరణ



'తెలుగుదేశం పార్టీలోకి ఇతర పార్టీల నాయకులను చేర్చుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఎవరిని పడితే వారిని చేర్చుకోవద్దు' అని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశానుసారం పార్టీ నేతలకు ఆయన శనివారం ఓ లేఖ రాశారు. 'ఇతర పార్టీల నుంచి వచ్చే వారిని టీడీపీలో చేర్చుకునే విషయంలో ఎలాంటి తొందరపాటు వద్దు. ఎవరైనా పార్టీలో చేరాలని అనుకుంటే తప్పనిసరిగా వారి గురించి టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి. కేంద్ర కార్యాలయం వారి గురించి విచారణ చేసిన తర్వాత పార్టీ అనుమతితో వారిని పార్టీలోకి ఆహ్వానించాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు అందరూ గమనించాలి' అని పల్లా స్పష్టం చేశారు.

# కొండ కిటకిట

### వెంకన్న సర్వ దర్శనానికి 18 గంటలు



వేసవి సెలవులు ముగుస్తుండటంతో పాటు వారాంతం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ మరింత పెరిగింది. శనివారం శ్రీవారి ఆలయ పరిసరాలతో పాటు తిరుమలలోని ముఖ్యమైన ప్రాంతాల్లో యాత్రికుల సందడి నెలకొంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోని 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలోని 9 షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయాయి. కృష?తేజ విశ్రాంతి భవనం మీదుగా రింగురోడ్డులో బాటగంగమ్మ కూడలి వరకు క్యూలైన్ రెండు కిలోమీటర్ల మేర వ్యాపించింది. వీరికి 18 గంటల దర్శన సమయం పడుతోంది. ఇక, స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న భక్తులకూ దాదాపు మూడు గంటల తర్వాత దర్శనం లభిస్తోంది. కల్యాణకట్టలు, లడ్డూ కేంద్రం, అఖిలాండం, అన్నప్రసాద భవనాలూ రద్దీగా మారాయి. గదులకు డిమాండ్ మరింత పెరిగిపోయింది. గదులు పొందేందుకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరాల్సి వచ్చింది. సీఆర్వో ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. అలాగే అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాలు కూడా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. స్లాటెడ్ సర్వదర్శన టోకెన్లు జారీ చేసే భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విషు? నివాసం కూడా రద్దీగా మారాయి.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠరెడ్డి. పుట్ట లక్ష్మణ్ డిమాండ్.

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 07:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం ఈరోజు నిర్వహించడం జరిగింది ఈ సందఠరేగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠరెడ్డి.పుట్ట లక్ష్మణ్ ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని. ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ స్థలం కేటాయించారు కానీ ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి గిరిజన యూనివర్సిటీ అభివృద్ధి పనులను ప్రారంభించి విద్యార్థులకు న్యాయం చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు లేని ఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, జిల్లా నాయకులు నారా దిలీప్,



అనుముల రాజకుమార్, వేణు, శరత్,నవీన్, రమేష్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# వీడని చెత్త డంపింగ్ యార్డు కష్టాలు

నియోజకవర్గ కేంద్రం స్థానిక మేజర్ పంచాయతీలో చెత్త డంపింగ్ యార్డు తరలింపు అధికారులకు సంకటంగా మారింది. ఒక పక్క నివాసాల మధ్యన చెత్త డంపింగ్ యార్డుతో నానా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు నిరసనలు తెలుపుతున్నారు. మరో వైపు చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటుకు ససేమిరా అంటూ పరిసర పంచాయతీలు అభ్యంతరం చెబుతున్నాయి. 20 వేల మందికి పైగా జనాభా ఉన్న స్థానిక మేజర్ పంచాయతీలో సరైన చెత్త డంపింగ్ యార్డు లేదు. చీడికాడ రోడ్డులో ఉన్న శ్మశానవాటిక స్థలంలోనే పంచాయతీ సిబ్బంది చెత్త పోస్తూ వచ్చారు. కాలక్రమంలో అదే చెత్త డంపింగ్ యార్డుగా మారింది. జనాభా తక్కువగా ఉన్నప్పుడు పెద్ద సమస్యగా కనిపించని ఈ చెత్త డంపింగ్ యార్డు, పట్టణంలో జనాభా పెరిగిపోయి రెట్టింపు స్థాయిలో చెత్త పోగుపడుతుండడం, వాటిని సిబ్బంది తగులబెడుతుండడం, ఆ పొగ పరిసర కాలనీలను ముంచెత్తుతుండడంతో ఈ చెత్త డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి తొలగించాలంటూ స్థానికులు పట్టుబడుతున్నారు. పట్టణంలోని 20 వార్డుల్లోని చెత్తను సింహాద్రిపురం వెళ్లే దారిలో ఉన్న చెరువు సమీపంలోనూ, స్థానిక ఐటీ కాలనీ, బాలాజీనగర్, ద్వారకానగర్‌కు ఆనుకుని ఉన్న చీడికాడ రోడ్డులోని శ్మశాన వాటికలోనూ పంచాయతీ సిబ్బంది పోస్తూ వస్తున్నారు. ఐటీ కాలనీ సమీపంలోని శ్మశానవాటికలో ఉన్న చెత్త డంపింగ్ యార్డులోనే ఎక్కువ శాతం చెత్త పోగుపడుతుండడం స్థానికులను అసహనానికి గురిచేస్తున్నది. గతంలో ఈ చెత్త డంపింగ్ యార్డు తొలగించాలంటూ స్థానికులు ఆందోళనలు చేయడంతో చెత్త డంపింగ్ యార్డు కోసం అధికారులు పలు ప్రదేశాలను గుర్తించారు. అయితే తమ పంచాయతీల పరిధిలో చెత్త డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించవద్దంటూ ఆయా పంచాయతీల నేతలు అధికారులపై తీవ్ర ఒత్తిడి చేయడంతో ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఇటీవల కాలంలో ఐటీ కాలనీ సమీపంలో చెత్త ఎక్కువగా పోగుపడడం, డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను కాలుస్తుండడంతో విపరీతమైన పొగ పరిసర కాలనీలోని నివాసాలను చుట్టుముడుతున్నది. దీంతో వారంతా మరోసారి ఈ డంపింగ్ యార్డు పరిస్థితిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. నివాసాల మధ్యన ఉన్న ఈ డంపింగ్ యార్డులో చెత్త కాల్చడం వల్ల తమ ఆరోగ్యాలు చెడిపోతున్నాయని, దీనిని వేరే ప్రాంతానికి తరలించాలంటూ స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఈ డంపింగ్ యార్డు సమస్య మరోసారి తెర మీదకు వచ్చింది. స్థానికుల డిమాండ్ల నేపథ్యంలో మరోసారి అధికారులు చెత్త డంపింగ్ యార్డుకు అవసరమైన స్థలం కోసం ప్రయత్నాలు ప్రారంభించారు.



# స్కూల్ బస్సులు పదిలమేనా

మరో నాలుగు రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం. అయినా ఇప్పటికీ పలు విద్యాసంస్థలు బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తీసుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా 25,677 విద్యాసంస్థల బస్సులు ఉంటే ఇప్పటి వరకు 17,020 బస్సులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకున్నాయి. మిగిలిన 8,657 బస్సులు ఇంకా తీసుకోలేదు. విద్యాసంస్థల బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి. ఏటా మే 15వ తేదీతో బస్సు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల గడువు ముగుస్తుంది. ఆలోపు రెన్యువల్ చేసుకోవాలి. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి స్కూలు బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలి. లేని పక్షంలో అవి రోడ్లపైకి రాకూడదు. కానీ కొన్ని విద్యాసంస్థల యజమాన్యాలు ఇప్పటికీ దరఖాస్తు చేయలేదని రవాణాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

**భద్రత, ప్రమాణాలు ముఖ్యం** ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ సమయంలో మోటార్ వాహనాల చట్టం ప్రకారం పలు అంశాలను రవాణా శాఖలోని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు (ఎంవీఐలు) పరిశీలిస్తారు. సదరు వాహనాలను నడిపే డ్రైవర్ల వయసు 60 ఏళ్లలోపు ఉండాలి. డ్రైవర్ భారీ వాహనాల లైసెన్స్ కలిగి ఉండాలి. విద్యార్థులు బస్సు ఎక్కే, దిగే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకునేందుకు సహాయకుడు ఉండాలి. బస్సులో ప్రథమ చికిత్స కిట్, అగ్నిమాపక పరికరాలు, సీట్ల మధ్య నిరీ?తస్థాయిలో ఖాళీ, అత్యవసర మార్గాలు ఉండాలి. వాహనానికి సంబంధించి ఆర్‌సీ, పొల్యూషన్, ఇతరత్రా పత్రాలు తప్పనిసరి. వీటితోపాటు వాహనం టైర్లు, బ్రేకులు, ఇంజిన్ కండీషన్ తదితరాలు పరిశీలించి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తారు.

# రైల్వేస్టేషన్ అభివృద్ధికి తొలగిన అడ్డంకులు

**కాంట్రాక్టర్ కోర్టు కేసు పరిష్కారం**
**కొత్త సంస్థకు బాధ్యతలు**
**అక్టోబరులో పనుల ప్రారంభం**
**2027 మే నాటికి పూర్తి చేయాలని లక్ష్యం**
**పూర్తిగా మారిన డీపీఆర్**
**ప్లాట్‌ఫారాలు 14కి పెంపు**

విశాఖపట్నం రైల్వేస్టేషన్ పునర్నిర్మాణం పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారమైంది. కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అక్టోబరు నుంచి పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. అక్కడి నుంచి 18 నెలల్లో అంటే 2027 మే నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను పూర్తిగా అభివృద్ధి చేయాలని రైల్వే మంత్రిత్వ శాఖ 2022లో నిర?యించింది. రైల్వే ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఆర్ఎల్‌డీఏ) ఈ బాధ్యత తీసుకుంది. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం నిర్వహించి ఏ తరహాలో అభివృద్ధి చేయాలనుకుంటున్నదీ వివరించింది. ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు చేసింది. నవంబరు రెండో తేదీన ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించారు. 36 నెలల్లో పూర్తిచేయాలనేది ఒప్పందం. అంటే అన్నీ సవ్యంగా జరిగితే ఈ ఏడాది నవంబరుకు ఈ ప్రాజెక్టు పూర్తి కావలసి ఉంది. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) విధానంలో ఈ కాంట్రాక్టును ఇచ్చారు. అయితే కాంట్రాక్టర్‌కు, ఆర్ఎల్‌డీఏకు మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో వారు కోర్టును ఆశ్రయించారు. పనులు ఆగిపోయాయి.




**కొత్త డీపీఆర్ తయారీ**ముంబై నుంచి బదిలీపై వచ్చి ఇక్కడ డీఆర్ఎంగా పనిచేస్తూ రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ సీబీఐకి దొరికిపోయిన సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసు పరిష్కారానికి కృషిచేశారు. ఆ ఫలితంగా అది కొలిక్కి వచ్చి కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అయితే అప్పుడు అనుకున్న ప్రకారం కాకుండా ఇంకా అనేక అదనపు పనులు జోడించి కొత్త సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారుచేశారు. ప్రస్తుతం ఎనిమిది ప్లాట్‌ఫారాలు ఉండగా వాటిని ఇంకో రెండు పెంచి పది చేయాలని అనుకున్నారు. వాటి కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించి పనులు కూడా చేపట్టారు. అయితే కొత్త డీపీఆర్‌లో ఇంకో నాలుగు ప్లాట్‌ఫారాలు పెంచి మొత్తం 14 చేయాలని నిర?యించారు. మరికొన్ని అదనపు పనులు కూడా చేర్చారు. ఈ డీపీఆర్‌ను ఢిల్లీకి పంపించారు. దానికి ఆమోదం లభించాల్సి ఉంది. అక్కడ అంగీకారం లభించగానే అక్టోబరులో పనులు ప్రారంభించి, అక్కడి నుంచి 18 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**2027 మేకు పూర్తి**

**శ్రీభరత్, విశాఖ ఎంపీ** రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయని విశ్వాసం ఉంది. ఇప్పుడు మంచి సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చారు. డీపీఆర్ ఆమోదించగానే పనులు మొదలవుతాయి. చాలా వేగంగా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.

# వర్షంతో ఊరట

## కృష్ణా దేవిపేటలో వర్షం

**- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికం**
**- ఆ తరువాత మోస్తరు వర్షం**
**- చల్లబడిన వాతావరణం**



జిల్లాలో భిన్న వాతావరణం నెలకొంది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంది. ఆ తరువాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఆకాశం మేఘావృతమై పలు మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. రావికమతం మండలంలో మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. మాడుగుల మండలంలో కూడా మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా, సాయంత్రం తేలికపాటి జల్లులు పడ్డాయి. గొలుగొండ మండలంలోని పలు గ్రామాల్లో మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం కురిసింది. నక్కపల్లి మండలంలో సాయంత్రం 4 గంటలకు వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రతకు అల్లాడిన జనం వర్షంతో ఊరట చెందారు. అచ్యుతాపురం మండలంలో కూడా సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. నర్సీపట్నం, చోడవరం, ఎస్.రాయవరం, సబ్బవరం, మాకవరపాలెం, పాయకరావుపేట, కశింకోట మండలాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. సాయంత్రం వాతావరణం చల్లబడి, పలుచోట్ల వర్షాలు కురవడంతో జిల్లా ప్రజలు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు.

**అనకాపల్లిలో ఈదురుగాలులు** అనకాపల్లిలో శనివారం మధ్యాహ్నం ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. 34.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు స్థానిక వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. మధ్యాహ్నం వరకు 36.3 డిగ్రీల అత్యధిక ఉషో?గ్రతతో ఉన్న వాతావరణం మూడు గంటల సమయంలో ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశమంతా కారుమేఘాలు కమ్ముకున్నాయి. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. సుమారు 45 నిమిషాల పాటు ఈదురుగాలులతో వర్షం కురియడంతో అప్పటి వరకు అత్యధిక ఉషో?గ్రతతో ఇబ్బందులు పడ్డ జనం ఉపశమనం పొందారు. కారణంగా రహదారుల్లో ఎక్కడపడితే అక్కడ వర్షపునీరు నిలిచిపోయింది. రోడ్డుకు పల్లంగా ఉన్న ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ చెరువును తలపించేలా వర్షపునీరు నిలిచిపోయింది. దీంతో డిపోలోకి వెళ్లి వచ్చే కార్మికులు, ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. అలాగే విజయరామరాజుపేట అండర్‌బ్రిడ్జి కింద వర్షపునీరు నిలిచిపోవడంతో అనకాపల్లి - చోడవరం మార్గాల మధ్య రాకపోకలు సాగించే వాహనచోదకులు అవస్థలు పడ్డారు. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు కొంత సేపు అంతరాయం ఏర్పడింది.

# 20వ శతాబ్దానికి చెందిన

## భారతీయ ఆధ్యాత్మిక నాయకుడు ఓషో (రజనీష్)

మంత్రాలయం జూన్07 (పల్లె వెలుగు ప్రతినిధి) అవగాహన, మానసిక స్వేఛ, 20వ శతాబ్దానికి చెందిన భారతీయ సంబంధాలు, శతాబ్దానికి చెందిన భారతీయ ఆధ్యాత్మిక నాయకుడు ఓషో(రజనీష్) లైంగికత, సృజనాత్మకత, మరణం వంటి అంశాలను కలిగి ఉంటుంది. ప్రభోదాలు ప్రస్తుత క్షణంలో జీవించడం. ఓషో గతం లేదా భవిష్యత్తు గురించి చింతించ కుండా, ప్రస్తుత క్షణంలో పూర్తిగా జీవించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. స్వీయ అవగాహన ఓషో మనస్సు, భావోద్వేగాలు మరియు ఆలోచనల గురించి అవగాహన పెంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు.ధ్యానం.ఓషో ధ్యానం మనస్సును ప్రశాంత పరచడానికి, స్పష్టత పొందడానికి మరియు మనలోని ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఒక శక్తివంతమైన సాధనమని బోధించారు. ప్రేమ ఓషో ప్రేమను జీవితంలో అత్యంత ముఖ్యమైన శక్తిగా భావించారు. సంబంధాలు. ఓషో ఆరోగ్యకరమైన, సహజమైన సంబంధాలను ఏర్పరచు కోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. లైంగికత ఓషో లైంగికతను పవిత్రమైన శక్తిగా భావించారు, ఇది ఆనందం మరియు స్వీయ అన్వేషణకు మూలం. సృజనాత్మకత ఓషో ప్రతి ఒక్కరూ సృజనాత్మకతకు సామర్థ్యం కలిగి ఉన్నారని మరియు వారి అభివ్యక్తిని అన్వేషించడానికి ప్రోత్సహించారు. మరణం. ఓషోమరణం జీవిత చక్రంలో సహజమైన భాగం అని బోధించారు. ఓషో ప్రబోధం ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేసింది. ఓషో యొక్క బోధనలు పుస్తకాలు,ప్రసంగాలు,ధ్యాన శిబిరాలు మరియు ఇతర కార్యక్రమాల ద్వారా అందుబాటులో ఉన్నాయి. ఓషో 1931లో భారతదేశంలో జన్మించారు.ఆయన 1981లో మరణించారు. ఆయన బోధనలు ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా భాషలలోకి అనువదించబడ్డాయి నిమ్న జాతులు మధ్యతరగతి ప్రజలు మేల్కొనే వరకు అన్యాయాలు చేస్తూనే ఉంటాను . కలియుగ ప్రభావమే అంతే మోకాళ్ళ నొప్పులు కొట్టుకుంటూ ఒక్కడిని ఒకరు చంపుకుంటూ చివరికి ఈయుగమే అంతం అవుతుంది. చూస్తున్నాం రాజకీయ నాయకులు ఎదుగుతున్నారు ఆఫీసులో లంచగొండితనం పెరుగుతోంది మహిళలపై దాడులు పెరుగుతున్నాయి పైగా ఎన్కౌంటర్లు చేస్తున్నారు. ప్రారంభించాడు. అన్నింటి కంటే, అవి హనుమాన్ కు వ్యతిరేకంగా ఎంతకాలం నిలబడగలవు. అన్ని బంబుల్బీలువెళ్ళిపోయి, ఒకటి మాత్రమే మిగిలి ఉన్నప్పుడు, అది హనుమాన్ పాదాలపై పడింది. అది తన ప్రాణాన్ని కాపాడమని హనుమాన్ ను వేడుకుంది. హనుమాన్ మెత్తబడ్డాడు. ఆయన దానిని క్షమించి, దానికి ఒక పని అప్పగించాడు. హనుమాన్, నేను నీకు ప్రాణం ఇస్తున్నాను, కానీ నువ్వు వెంటనే ఈ ప్రదేశం వదిలి చిత్రసేన మంచంలోకి ప్రవేశించి వీలైనంత త్వరగా దానిని పూర్తిగా బోలుగా చేయాలనే షరతుపై" అని అన్నాడు. బంబుల్బీ వెంటనే చిత్రసేన మంచంలోకి ప్రవేశించడానికి బయలు దేరింది. ఇక్కడ అహిరావణుడు మరియు మహిరావణుడు వారి మాయాజాలం అదృశ్యం కావడం పట్ల చాలా ఆశ్చర్యపోయారు కానీ వారు భ్రాంతికరమైన యుద్ధాన్ని కొనసాగించారు. హనుమాన్ తేనెటీగలను నాశనం చేశాడు, అయినప్పటికీ అహిరావణుడు మరియు మహిరావణుడిని హనుమాన్ మరియు మకరధ్వజ చంపలేదు. ఇది చూసిన హనుమాన్ కొంచెం ఆందోళన చెందాడు. అప్పుడు అతను కామాక్షి దేవి మాటలనుగుర్తుచేసుకున్నాడుఐదు దీపాలను కలిపి ఆరినప్పుడే అహిరావణుడు కొత్త రూపాలను స్వీకరించ లేడని మరియు అతన్ని చంపగలడని దేవత అతనికి చెప్పింది. హనుమాన్ వెంటనే పంచముఖి రూపాన్ని ధరించాడు. ఉత్తరాన వరాహ ముఖం, దక్షిణాన నరసింహ ముఖం, పశ్చిమాన గరుడ ముఖం, ఆకాశం వైపు హయగ్రీవ ముఖం మరియు తూర్పున హనుమాన్ ముఖం. ఆ తర్వాత హనుమాన్ తన ఐదు నోటితో ఒకేసారి ఐదు దీపాలను ఆర్పేశాడు. ఇప్పుడు తాను మళ్ళీ పుట్టి చాలా కాలం జీవిస్తాననే భయాలన్నీ పోయాయి. త్వరలోనే హనుమాన్ ఇద్దరు రాక్షసులను చంపాడు. దీని తర్వాత శ్రీరాముడు మరియు లక్ష్మణుడి అపస్మారక స్థితిని తొలగించడానికి అతను చర్యలు తీసుకున్నాడు. సోదరులిద్దరూ స్పృహలోకి వచ్చారు. చిత్రసేన కూడా అక్కడికి వచ్చింది. హనుమాన్ ఇలా అన్నాడు. ప్రభూఇప్పుడు మీరు అహిరావణుడు మరియు మహిరావణుడి మోసం మరియు బంధం నుండి విముక్తి పొందారు. కానీ దీని కోసం మనం ఈనాగకన్య సహాయం తీసుకోవలసి వచ్చింది. అహిరావణుడు ఆమెను బలవంతంగాతీసుకువచ్చాడుఆమె నిన్ను వివాహం చేసుకోవాలని అనుకుంటోంది. దయచేసి ఆమెను వివాహం చేసుకుని ఆమెను మీతో తీసుకెళ్లండి. ఇది ఆమెను కూడా విముక్తి చేస్తుంది. హనుమంతుడి మాటలువిని శ్రీరాముడు దిగ్రారేతి చెందాడు. అతను ఏమీ చెప్పకముందే, హనుమాన్ స్వయంగా ఇలా అన్నాడు ప్రభూ, నువ్వే విముక్తిదారివి. అహిరావణుడిని చంపడం గురించిన రహస్యాన్ని ఆమె మాకు చెప్పింది. ఆమె లేకుండా, మేము అతన్ని చంపి నిన్ను రక్షించలేక పోయేవాళ్ళం. కృపానిధి, ఆమెకు కూడా మోక్షం రావాలి. కానీ మీరు చింతించకండి. మన ప్రాణాలను కాపాడిన వ్యక్తి కోసం మీరు చేయాల్సిందల్లా ఈమంచం మీదకూర్చోవడమే, మిగిలిన పనిని నేను పూర్తి చేస్తాను. హనుమాన్ అన్ని పనులు చాలా వేగంగా చేస్తున్నాడు, శ్రీరాముడు మరియు లక్ష్మణుడు ఇద్దరూ ఆందోళన చెందారు. వారు ఏ అడుగు వేయకముందే, హనుమాన్ రాముడి చేయి పట్టుకున్నాడు. హనుమాన్, భవ వేషంలో శ్రీరాముడి చేయి పట్టుకుని, అలంకరించబడిన చిత్రసేన భారీమంచంపై కూర్చోబెట్టాడు. శ్రీరాముడు ఏమీ అర్థం చేసుకోకముందే, మంచం యొక్క బోలుపలక చీలిపోయి విరిగిపోయింది. మంచం కూలిపోయింది. చిత్రసేన కూడా నేలపై పడిపోయింది. హనుమాన్ నవ్వుతూ చిత్రసేనతో ఇలా అన్నాడు. ఇప్పుడు నీషరతు నెరవేరలేదు, కాబట్టి ఈ వివాహం జరగదు. నువ్వు స్వేఛగా ఉన్నావు మరియు నిన్ను నీ లోకానికి తిరిగి పంపడానికి మేము ఏర్పాట్లు చేస్తాము. చిత్రసేన తాను మోసపోయానని అర్థం చేసుకుంది. మర్యాద పురుషోత్తముని సేవకులు అతని ముందు ఎవరినైనా మోసం చేయడం చాలా తగనిది. నేను హనుమంతుడిని శపిస్తాను. శ్రీరాముని వశీకరణ విరిగి పోయినప్పుడు చిత్రసేన హనుమంతుడిని శపించ బోతున్నది. అతను మొత్తం నాటకాన్నిఅర్థంచేసుకున్నాడు. అతను చిత్రసేనకి వివరించాడు. నేను ఒక భార్య యొక్క విధికి కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేసాను. అందుకే హనుమాన్ ఇలా చేయాల్సి వచ్చింది. అతన్ని క్షమించు. కోపంగా ఉన్న చిత్రసేన అతన్ని వివాహం చేసుకోవాలని పట్టుదలతో ఉన్నది. శ్రీరాముడు ఇలా అన్నాడు నేను ద్వాపరంలో శ్రీకృష?డి అవతారం తీసుకున్నప్పుడు, నిన్ను సత్యభామగా నారాణిగా చేస్తాను. దీనికి ఆమె అంగీకరించింది. హనుమాన్ చిత్రసేనను తన తండ్రి వద్దకు తీసుకువెళ్లాడు. శ్రీకృష?దు తదుపరి జన్మలో చిత్రసేనకి తన భార్యగా మారే వరం ఇచ్చాడు. విష?వు భార్య కావాలనే కోరికతో, ఆమె తనను తాను అగ్నికి ఆహుతైంది. శ్రీరాముడు, లక్ష్మణుడు, మకరధ్వజ మరియు హనుమాన్ లంకలోని సువేల పర్వతానికి తిరిగి వచ్చారు.

# ఏయూలో అక్రమాలపై విచారణ

అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అర్హత లేనివారికి కీలక పదవులు ఇచ్చిన తీరుపై విచారణ జరుగుతోంది. అందరి లెక్కలు తేల్చే పని చాపకింద నీరులా సాగుతోంది. ఇది కొలిక్కి రావడానికి ఇంకో మూడు నెలల సమయం పట్టే అవకాశం ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలకు పాతరేసి నచ్చినట్టుగా వ్యవహరించిన వారందరిపైనా ఇప్పుడు కేసులు నమోదవుతున్నాయి. కీలకమైన వ్యక్తులు కటకటాల వెనక్కి వెళుతున్నారు. కక్ష సాధింపులో భాగంగా ఇవన్నీ చేస్తోందనే అపవాదు రాకుండా ప్రభుత్వం విచారణ విభాగాల ద్వారానే తప్పులను వెలికితీసి, వాటికి కారకులు ఎవరో గుర్తించి, చట్టపరంగా కేసులు పెట్టి కారాగారానికి పంపుతోంది. విశాఖపట్నం జిల్లా విషయానికి వస్తే...ఇక్కడ అన్నీ తానై వ్యవహరించిన నాటి రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి భీమిలి బీచ్‌లో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై కోర్టు ఆదేశాల ప్రకారం ఇప్పటికే చర్యలు చేపట్టారు. పునాదులు తొలగించారు. ఇక ఆంధ్ర విశ్వవిద్యాలయం నాటి వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి వైసీపీ నాయకుడిలా పనిచేశారు. సరస్వతీ నిలయాన్ని వైసీపీ పార్టీ కార్యాలయంగా మార్చేశారు. జీవీఎంసీ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక, నామినేటెడ్ పోస్టుల కేటాయింపులో కీలకపాత్ర పోషించారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. వార్డుల్లో వైసీపీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఇంకా రూ.20 కోట్ల రూసా నిధులు వినియోగం, ఇస్రో నుంచి వచ్చిన రూ.25 లక్షల ఖర్చులో నిబంధనలు ఉల్లంఘించారనే విమర్శలు వచ్చాయి. అలాగే ఏయూ ప్రొఫెసర్లను పక్కనపెట్టి బయట వారిని తీసుకువచ్చి కీలక బాధ్యతలు అప్పగించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు భారీ వేతనాలతో ఉద్యోగాల కల్పన, రిటైర్డ్ ప్రొఫెసర్లకు అడ్డగోలుగా పదవులు, అర్హత లేని వారికి ఉన్నత పదవులు ఇవ్వడం, టీడీఆర్ హబ్ ద్వారా పీహెచ్‌డీ ప్రవేశాల్లో అక్రమాలు, టెండర్లు లేకుండానే క్యాంపస్‌లో ఎక్కడికక్కడ క్యాంటీన్లు పెట్టుకునేందుకు అనుమతులు...ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంతా ఉన్నాయి. ప్రభుత్వం మారగానే ప్రసాదరెడ్డిపై చర్యలు తీసుకుంటుందని అంతా భావించారు. ఏదో ఒకటి చేస్తారని ఆయన కూడా కొన్నాళ్లు సెలవు పెట్టి వెళ్లిపోయారు. క్యాంపస్ నిండా తన మనుషులే కాబట్టి విచారణ చేపట్టినా ఏమీ కాదని భావించారు. మళ్లీ విధుల్లో చేరారు. అయితే మూడు నెలల కిందట అసెంబ్లీలో నగరానికి చెందిన ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష?కుమార్‌రాజు వంటి వారంతా ప్రసాదరెడ్డి వ్యవహారాన్ని ప్రస్తావించారు. దీంతో అసెంబ్లీ వేదికగా మంత్రి నారా లోకేష్ స్పందించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై విజిలెన్స్ విచారణ పూర్తిచేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అయితే, ఇప్పటివరకూ విజిలెన్స్ విచారణ చేపట్టలేదని అంతా భావిస్తున్నారు. కానీ విచారణ జరుగుతోందని, చట్ట ప్రకారమే చర్యలు తీసుకుంటామని ఎంపీ శ్రీభరత్ శనివారం స్పష్టంచేశారు. ప్రస్తుత వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ కొత్త వారితో టీమ్ ఏర్పాటు చేసుకున్నారని, కొత్తపాలన మొదలవుతుందన్నారు. ఏదీ కక్ష సాధింపుతో చేయబోమని, చట్టప్రకారమే కచ్చితంగా చర్యలు ఉంటాయని, కాకపోతే కొద్దిరోజులు వేచి ఉండాలని ఎంపీ చెప్పారు.



# ఒరిగిన శిఖరం

**మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం అస్తమయం**
**షిప్‌యార్డులో కార్మికుడిగా ఉద్యోగ జీవితం ప్రారంభం**
**కార్మిక నాయకుడిగా సుదీరె కాలం సేవలు**
**అనంతరం రాజకీయాల్లోకి రాక**



మాజీ శాసనసభ్యుడు పల్లా సింహాచలం (86) శనివారం కన్నుమూశారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నగరంలోని సీతంపేటలో గల తన స్వగృహంలో కన్నుమూశారు. గాజువాక ప్రాంతానికి చెందిన ఆయన రాజకీయాల్లో వివాదరహితునిగా పేరు సంపాదించుకున్నారు. అన్ని వర్గాలు, పార్టీల నాయకులతో సత్సంబంధాలు కొనసాగించారు. సింహాచలం హిందూస్థాన్ షిప్‌యార్డులో కార్మికునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. తోటి కార్మికులకు, ఉద్యోగులకు సమస్యలు వచ్చినప్పుడు అండగా నిలిచేవారు. నాడు షిప్‌యార్డులో 365 కార్మికుల సర్వీస్ క్రమబద్ధీకరణ కోసం అరవై మందిని ఢిల్లీ తీసుకువెళ్లి పార్లమెంటు సభ్యులందరికీ లేఖలు ఇప్పించారు. దీనిపై కేంద్రం స్పందించి కార్మికులను రెగ్యులర్ చేయడంతో సింహాచలం షిప్‌యార్డులో కార్మిక నాయకుడిగా ప్రాచుర్యంలోకి వచ్చారు. షిప్‌యార్డుతో పాటు హిందూస్థాన్ జింక్, హెచ్‌పీసీఎల్ కర్మాగారాలలో జరిగిన అనేక కార్మిక ఉద్యమాల్లో పాల్గొన్న ఆయన 1974లో గాజువాక సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. పదేళ్లపాటు అదే పదవిలో కొనసాగారు. అదే సమయంలో విశాఖ ఉక్కు కర్మాగారం నిర్వాసితుల పక్షాన పోరాటం చేశారు. ఉక్కు కర్మాగారం కోసం ఆయనతోపాటు ఆయన కుటుంబ సభ్యులు భూములు ఇచ్చారు. కార్మిక నాయకుడిగా, యాదవ సామాజిక వర్గ నేతగా ప్రాచుర్యం పొందిన సింహాచలం 1980లో పెందుర్తి అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ద్రోణంరాజు సత్యనారాయణ చేతిలో ఓటమి చెందారు. ఆ తరువాత కాంగ్రెసలో చేరిన సింహాచలం 1983లో విశాఖ-2 నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి ఈసరవు వాసుదేవరావు చేతిలో ఓడిపోయారు. అనంతరం సింహాచలం తెలుగుదేశం పార్టీలో చేరారు. 1989లో పెందుర్తి నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గుడివాడ గురునాథరావు చేతిలో ఓటమి చెందారు. 1994 ఎన్నికల్లో విశాఖ-2 నుంచి టీడీపీ తరపున పోటీచేసి విజయం సాధించారు.

1999లో జరిగిన ఎన్నికల్లో పల్లా సింహాచలానికి టికెట్ లభించలేదు. తిరిగి 2004లో విశాఖ-2 నుంచి టీడీపీ తరపున బరిలో దిగి కాంగ్రెస్ అభ్యర్థి సరిపల్లి రంగరాజు చేతిలో ఓటమి చెందారు. ఆయన వారసునిగా పల్లా శ్రీనివాసరావు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రస్తుతం శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా, గాజువాక ఎమ్మెల్యేగా ఉన్నారు. సింహాచలం అంత్యక్రియలు ఆదివారం గాజువాకలో నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

# జగన్... నేరం... రాజకీయం

తన కోపమే తన శత్రువు అని పెద్దలు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడాది క్రితం జరిగిన ఎన్నికల్లో అధికారం కోల్పోయిన జగన్మోహన్‌రెడ్డి ఇటు ప్రజల పైన, అటు రాజకీయ ప్రత్యర్థులపైన పట్టరాని కోపంతో రగిలిపోతున్నారు. ఆగ్రహావేశాలతో తాను ఏమి చేస్తున్నానో కూడా ఆయన మరచిపోతున్నారు. 'జగనన్న ఉండగా నేరస్తులు అందరికీ పండగే' అన్న పథకాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళుతున్నట్టుగా ఉంది. అలా అని అతడిని తెలివి తక్కువవాడిగా భావించడానికి కూడా లేదు. రాష్ట్రంలో రాజకీయాలను మరో లెవల్‌కు తీసుకు వెళ్లే పనిలో జగన్ బిజీగా ఉంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా తెనాలిలో పేరు మోసిన ముగ్గురు నేరస్తులను పోలీసులు ఇటీవల నడిరోడ్డుపై చితకబాదారు. ఆ ముగ్గురూ దళితులు కావడంతో దొరకునా ఇటువంటి మహదావకాశం అన్నట్టుగా జగన్‌రెడ్డి ఆ ముగ్గురి కుటుంబాల పరామర్శకు వెళ్లారు. దీనిపై సామాన్య ప్రజల్లో ఆయనపై వ్యతిరేకత ఏర్పడింది. బాధితులు కరుడుగట్టిన నేరస్తులని తెలిసి కూడా పరామర్శకు పూనుకున్నారంటే... అందుకు జగన్‌రెడ్డి ఆలోచనలు, రాజకీయ ఎత్తుగడలు వేరే లెవల్లో ఉండటమే కారణం. సదరు నేరస్తులను పోలీసులు బహిరంగంగానే ప్రజల సమక్షంలో కొట్టడం చట్టరీత్యా నేరమే! ప్రజా కంటకులుగా మారిన నేరస్తులను బహిరంగంగా శిక్షించాలని గతంలో ప్రజలు కోరుకొనేవారు. అలా నేరస్తులను శిక్షించిన అధికారులకు బ్రహ్మరథం పట్టేవారు. ఈ కారణంగానే పలువురు పోలీసు అధికారులు నేరస్తుల పాలిట సింహస్వప్నంగా మారారు. అలాంటి అధికారుల ప్రేరణతో నిర్మించిన సినిమాలను కూడా ప్రజలు ఆదరించేవారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో కొత్త దాస్ అనే రౌడీ ఉండేవాడు. అతని ఆగడాలు మితిమీరడంతో పోలీసులు ఎన్‌కౌంటర్ పేరిట కాల్చి చంపారు. రెండు మూడు కేసులలో ప్రస్తుతం జైల్లో ఉన్న ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును ఒకప్పుడు ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పిలిచేవారు. కరుడుగట్టిన నేరస్తులను కాల్చి చంపిన చరిత్ర ఆయనది. ప్రస్తుతం వైసీపీ ప్రధాన నాయకులలో ఒకరిగా చలామణి అవుతున్న లేళ్ల అప్పిరెడ్డిని గుంటూరు జిల్లా ఎస్పీగా ఉన్నప్పుడు ఆయన జిల్లా బహిష్కరణ చేశారు. ఒకప్పుడు ఇలాంటి అధికారులను హీరోలుగా ప్రజలు అభిమానించేవారు. ఇప్పుడు రోజులు మారాయి. ప్రజల్లో హక్కుల పట్ల చైతన్యం వచ్చింది. ఇది గుర్తించినందునే జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంపీ రఘురామ క ృష?రాజును అర్ధరాత్రి పోలీసు కస్టడీలో అరికాళ్లు పగిలేలా కొట్టారు. ఇప్పుడు కాల క్రమంలో నేరస్తులకు, రాజకీయ నాయకులకు మధ్య తేడా అంతరించిపోతూ వస్తోంది. నేరస్తులకు అధికారం అందడంతో నిజాయితీగా పనిచేసిన పోలీసు అధికారులు కూడా తమ స్వభావాన్ని మార్చుకొని వారితో జత కట్టారు. ఈ మార్పు కారణంగానే పీఎస్ఆర్ ఆంజనేయులు ఇప్పుడు జైలు జీవితం గడపాల్సి వస్తోంది. ఒకప్పుడు నేరస్తుల భుజంపై చేయి వేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. ఇప్పుడు వారి చుట్టూ నేరస్తులే ఉంటున్నారు. జగన్‌రెడ్డి తెనాలి పర్యటనను ఈ నేపథ్యంలోనే చూడాలి. తన ఓటు బ్యాంకును స్థిరీకరించుకొనే పనిలో భాగంగా నేరస్తుల కుటుంబాల పరామర్శకు జగన్‌రెడ్డి బయలుదేరారు. అయితే అంతిమంగా అది మంచి చేస్తుందా?, చెడుచేస్తుందా? అంటే ఇప్పుడే చెప్పలేం.

### క్రిమినల్ పాలిటిక్స్...

పులివెందుల మార్క్ రాజకీయాలు రాష్ట్రంలోకి ప్రవేశించిన తర్వాత సంఘ విద్రోహ శక్తులకు, నేరస్తులకు రాజకీయాల్లోకి ఎంట్రీ లభించింది. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మొదలైన ఈ సంస్క ృతి ఇప్పుడు స్వైర విహారం చేస్తోంది. ఒకప్పుడు వైఎస్ రాజారెడ్డి పులివెందులలో చిన్నా చితకా నేరస్తులను చేరదీసి తన బలం పెంచుకున్నారు. క్రమంగా కడప జిల్లాపై కూడా అంతో ఇంతో పట్టు సాధించారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు రాజశేఖరరెడ్డి రాష్ట్ర రాజకీయాలలోకి ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీలో తనకంటూ ఒక బలమైన వర్గాన్ని తయారుచేసుకునేందుకు దౌర్జన్యాలకు పాల్పడే వారిని, హత్యా నేరాలకు పాల్పడే వారిని చేరదీశారు. రాజారెడ్డి ముఠా నాయకుడిగా జిల్లా స్థాయిలో విస్తరించగా, రాజశేఖరరెడ్డి రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకుడిగా ఎదిగారు. 'కడప పాలెగాళ్లు' పేరిట పౌర హక్కుల సంఘం వాళ్లు ప్రచురించిన పుస్తకంలో వైఎస్ కుటుంబం గురించి వివరించారు. రాజశేఖరరెడ్డి 1984లో పీసీసీ అధ్యక్షుడైన తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో వివిధ జిల్లాలలో రౌడీ నేపథ్యం ఉన్న వారిని చేరదీసి 'కాంగ్రెస్ నాయకుడు' అనే హోదా ఇప్పించారు. అలాంటి వారందరికీ రాజశేఖరరెడ్డి ఆరాధ్య దైవం అయ్యారు. తనను నమ్మిన వాళ్ల కోసం రాజశేఖరరెడ్డి ఎంత దూరమైనా వెళతారు, మాట తప్పరు%--%మడమ తిప్పరు అని ప్రచారం చేయించుకున్నారు. ఈ ప్రచారం పతాక స్థాయికి చేరడంతో పులివెందుల మార్కు రాజకీయం వల్ల దీరకాలంలో రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ప్రజలు గ్రహించలేకపోయారు. రాజశేఖరరెడ్డి పట్ల అభిమానాన్ని పెంచుకున్నారు. రాజశేఖరరెడ్డి పెంచి పోషించిన రౌడీలు, ఫ్యాక్షనిస్టులు ఇప్పుడు వైసీపీలో ప్రముఖులుగా ఎదిగారు. ఒక హత్య కేసులో శిక్ష పడి జైలుకు వెళ్లి వచ్చిన గౌరు వెంకటరెడ్డిని తన పాదయాత్ర సందరరేగా రాజశేఖరరెడ్డి పరామర్శించారు. అప్పట్లో ఇదొక సంచలనం. ఇప్పుడు నాయకుడంటే అలాగే ఉండాలని అనుకుంటున్నారు. చంద్రబాబు అలా ఉండటం లేదని విమర్శిస్తున్నారు. 2004లో అధికారంలోకి వచ్చిన రాజశేఖరరెడ్డి... గౌరు వెంకటరెడ్డికి శిక్ష తగ్గింపచేసి జైలు నుంచి విడుదల చేయించారు. ఈ మోడల్‌ను ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి మరింత విక ృత రూపంలో అమలు చేస్తున్నారు. డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో జరిగిన మత ఘర్షణల వెనుక రాజశేఖరరెడ్డి ఉన్నారని అప్పట్లోనే ముఖ్యమంత్రి మద్దతుదారులు ఆరోపించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వంగవీటి రంగా హత్య జరిగింది. దీంతో కోస్తా జిల్లాల రాజకీయాల్లోకి రాజశేఖరరెడ్డి ప్రవేశించారు. రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవలను రెండు కులాల మధ్య అంతరం స ృష్టించడానికి వాడుకున్నారు. హత్యకు గురైన రంగా విగ్రహాలను అప్పట్లో పలు జిల్లాల్లో ఏర్పాటు చేయించారు. దీంతో ఆ సామాజికవర్గంలో తన పరపతి, పట్టు పెంచుకున్నారు. కాపు, కమ్మ కులాల మధ్య అప్పుడు రగిలించిన విద్వేషపు చిచ్చు ఇప్పటికీ ఆరిపోలేదు. ఈ క్రమంలో రాజకీయాలలో పెద్ద మనుషులుగా చలామణి అయిన వారు తెర మరుగై, నేర నేపథ్యం ఉన్నవాళ్లు ఆ స్థానాల్లోకి చేరుకున్నారు.

### విగ్రహ రాజకీయం...

రాజశేఖరరెడ్డి మరణానంతరం జగన్మోహన్‌రెడ్డి కూడా తండ్రి విగ్రహాలను ఊరూ వాడా ఏర్పాటు చేయించారు. రాజశేఖరరెడ్డిని మహానేతగా శ్లాఘింపజేశారు. రాజశేఖరరెడ్డి నాటిన విష బీజాల వల్ల కొన్ని వర్గాలవారు వైసీపీకి అండగా నిలిచారు. తండ్రి వేసిన బాటను తనయుడు జగన్‌రెడ్డి విస్తరించారు. అధికారంలో ఉన్నప్పుడు నేర నేపథ్యం ఉన్న వాళ్లను అందలం ఎక్కించారు. జగన్ మనస్తత్వం గుర్తించిన ఇతరులు కూడా అదే దారి ఎంచుకున్నారు. ఫాక్షన్ గొడవలకు పేరు మోసిన పల్నాడు ప్రాంతంలో పిన్నెల్లి రామక ృషా?రెడ్డి వంటి వారిని చేరదీశారు. శ్రీకాకుళం లాంటి జిల్లాలో సీదిరి అప్పలరాజు, దువ్వాడ శ్రీనివాస్‌లాంటి వారిని రాజకీయాల్లో ఎప్పుడైనా చూశామా? మండలి వెంకటక ృషా?రావు, కేఎల్ రావు, పిన్నమనేని కోటేశ్వరరావు వంటి వారు ప్రాతినిధ్యం వహించిన క ృషా? జిల్లాలో వల్లభనేని వంశీ, కొడాలి నాని వంటి వారిని ప్రోత్సహించారు. అమరావతి ప్రాంతంలో నందిగం సురేశ్ వంటి వారు పుట్టుకొచ్చారు. బోరుగడ్డ అనిల్ వంటి వారు గతంలో రాజకీయాల్లో ఉండేవారా? అలాంటి వాళ్లను నాయకులు ఎప్పుడైనా ప్రోత్సహించారా? జగన్‌రెడ్డి మాత్రమే ఆ పని చేయగలిగారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు విభజిత ఆంధ్రప్రదేశ్‌లో అసాంఘిక శక్తులకు బలం చేకూరిందంటే అందుకు జగన్‌రెడ్డి కారణం. అందరిదీ ఒకటే స్కూల్%--% ఒకటే సిలబస్! తాము ఆరాధించే నాయకుడి కోసం నేరాలు చేయడం! అవసరమైతే జైలుకు వెళ్లడం తమకు లభించిన అద ృష్టంగా ఈ అసాంఘిక శక్తులు భావించే పరిస్థితి ప్రస్తుతం ఉంది. అందుకే ఇప్పుడు జైలుకు వెళ్లిన వారిలో కనీస పశ్చాత్తాపం కనిపించడం లేదు.

### మారిన రోజులు...

గాంధేయవాదిగా పేరు తెచ్చుకున్న మండలి వెంకట క ృషా?రావు... సొంత సామాజికవర్గానికి చెందిన రంగాను దూరం పెట్టారు. ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న వారిలో పేర్ని క ృష?మూర్తి ఒకరు. ఆయన తనయుడు పేర్ని నాని ఇలా వ్యవహరిస్తారని, ఇలా మాట్లాడతారని ఎవరైనా ఊహించారా? ఒకప్పుడు రాయలసీమలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పాలెగాళ్ల సంస్క ృతి ఇప్పుడు రాష్ట్రమంతా విస్తరించింది. బొడ్డెపల్లి రాజగోపాల్ నాయుడు, సర్దార్ గౌతు లచ్చన్న వంటి వాళ్లు ఉండిన శ్రీకాకుళం జిల్లాలో కూడా ఇప్పుడు పాలెగాళ్ల సంస్క ృతి ప్రవేశించిందంటే, అందుకు వైఎస్ కుటుంబం కారణం కాదా? సామాజిక సమీకరణాల పేరిట దళితులు, ఇతర బడుగు వర్గాలలోని అసాంఘిక శక్తులను గుర్తించి, ప్రోత్సహించడంలో ఇప్పటికీ జగన్‌రెడ్డిని మించినవారు లేరు. గోరంట్ల మాధవ్ పోలీసు ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నప్పుడు ఒక ప్రభుత్వ ఉద్యోగిని లాఠీతో బహిరంగంగా కొట్టుకుంటూ తీసుకెళ్లారు. అలాంటి వ్యక్తిని గుర్తించిన జగన్ ఎంపీ సీటు ఇచ్చి ప్రోత్సహించడం దేనికి సంకేతం? జగన్ చుట్టూ ఇప్పుడు ఇలాంటి వారే. అందుకే జైలుకు వెళ్లి వచ్చినా వారిలో మార్పు రావడం లేదు, వెరపు ఉండటం లేదు. రాష్ట్రంలో నేర చరిత్ర ఉన్న వారిని గుర్తించి రాజకీయం ముసుగులోనో, నమ్మిన వాళ్లకు అండగా ఉంటాడనే ముసుగులోనో వాళ్లను చేరదీయడం, పెంచి పోషించడం, తన చేతికి మట్టి అంటకుండా వారిని వాడుకోవడం వైఎస్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య. అధికారం కోల్పోయినప్పుడు శాంతిభద్రతల సమస్యలు స ృష్టిస్తారు. కులాల మధ్య కుంపట్లు రగిలిస్తారు. రాజశేఖరరెడ్డికి అధికారం అందే వరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు కూడా ఈ కుటుంబం కుతంత్రాలను తట్టుకోలేకపోయారు. ఇప్పుడు జగన్‌రెడ్డి అధికారాన్ని కోల్పోయారు. ఎటువంటి కుతంత్రాలకు తెరలేపుతారో చూడాలి. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్‌ను మానసికంగా వేధించి ఆత్మహత్య చేసుకొనే వరకు వేటాడారు. డ్రైవర్ సుబ్రమణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేశారు. వరప్రసాద్‌కు శిరోముండనం చేశారు. వీరంతా దళితులే. డ్రైవర్ సుబ్రమణ్యాన్ని హత్య చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ అనంతబాబును జగన్‌రెడ్డి దూరం పెట్టకపోవడం గమనార్హం. తెనాలిలో నేర నేపథ్యం ఉన్న వారిని పోలీసులు బహిరంగంగా శిక్షించడంపై గుండెలు బాదుకుంటున్న జగన్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్‌కు ఏ నేర నేపథ్యం ఉందో చెబుతారా? డ్రైవర్ సుబ్రమణ్యం చేసిన పాపం ఏమిటి? వారు కూడా దళితులే కదా? అని అప్పుడెందుకు అనిపించలేదు? జగన్ తెనాలి పర్యటన వల్ల తటస్థ ఓటర్లలో తన పట్ల వ్యతిరేకత ఏర్పడే అవకాశం ఉందని జగన్‌కు తెలియదని అనుకోగలమా? ఓటు బ్యాంకును భద్రపరుచుకొనే పనిలోనే ఇలాంటి ఎత్తుగడలకు ఆయన పాల్పడుతుంటారు. జగన్ పాలనలో ఎంతో మంది దళితులపై దాడులు జరిగాయి. అయినా మెజారిటీ దళితులు, క్రైస్తవులు ఆయన వెంటే ఎందుకు నిలబడ్డారు? అంటే, జగన్ ఆడుతున్న జగన్నాటకం వల్లనే. తెనాలిలో రౌడీ షీటర్లకు మద్దతుగా అధిక శాతం దళితులు నిలబడ్డారు. డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రమణ్యం వంటి మంచివాళ్ల కోసం అదే దళితులు ఎందుకు నిలబడలేదు? ఈ సైకాలజీని ఒడిసిపట్టుకున్న జగన్‌రెడ్డి వారిని కవచంలా వాడుకుంటున్నారు. జీసస్ తర్వాత తమ దైవం జగన్‌రెడ్డి అని క్రైస్తవులు భావించే పరిస్థితి కల్పించారు. వారిని అలా మార్చడంలో కూడా జగన్‌రెడ్డి వ్యూహం దాగి ఉంది. దళితులు కూడా జగన్ మనవాడు అని భావిస్తున్నారు. అందుకే జగన్ అధ్వానపు పరిపాలనను ఈ రెండు వర్గాల వారు పట్టించుకోలేదు. రెడ్లు, ముస్లింలు వివిధ కారణాల వల్ల జగన్‌కు మద్దతుగా ఉంటున్నారు. ఈ వర్గాల్లో ఇప్పుడిప్పుడే మార్పు వస్తోంది. కుల, మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగితే అభివ ృద్ధి, సంక్షేమాలకు అతీతంగా ఎన్నికల ఫలితాలు ఉంటాయని జగన్‌రెడ్డి నమ్ముతున్నారు. అందుకే కొన్ని కులాలను ఇతర కులాలకు శత్రువుగా చిత్రీకరించే పని చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కమ్మ, కాపు కులాలను టార్గెట్ చేసుకున్నారు. తమ రాజకీయ అధికారానికి అడ్డు వచ్చే వాళ్లు దళితులైనా, క్రైస్తవులైనా, రెడ్డైనా, ముస్లింలైనా ఆ కుటుంబం క్షమించదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తోంది. ఎన్నికలకు ఇంకా నాలుగేళ్ల వ్యవధి ఉంది. అయినా 'మేం అధికారంలోకి వచ్చాక మీకు ఉంటుందిరా!' అని వైసీపీలోని కింది స్థాయి వాళ్లు కూడా తొడ గొడుతున్నారంటే కేసులు %--% జైళ్లు అంటే వారికి భయం లేకపోవడమే కారణం.

### నేరస్తుల్లో భయం ఉండాలి...

కేసులు ఉన్నవారు ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు. అలాగే... రౌడీషీటర్లు, గంజాయి వ్యాపారం చేసేవాళ్లు, ఇతర నేరాలకు పాల్పడినవాళ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనర్హులని కూటమి ప్రభుత్వం ఎందుకు ప్రకటించకూడదు? ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యాన్ని ఒక్క రాజకీయ పార్టీ కూడా వ్యతిరేకించలేదు. రాష్ట్రంలో కూడా ఈ విధానాన్ని అమలు చేస్తే జగన్‌రెడ్డి వ్యతిరేకించగలరా? నేరస్తులకు అండగా నిలబడగలరా? ఇలాంటి చర్యల తర్వాత నేర స్వభావం ఉన్న వారి సంఖ్య తగ్గుముఖం పట్టదా? జగన్‌రెడ్డి పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా తయారవ్వదా? జగన్‌రెడ్డి మోడల్ రాజకీయాల నుంచి రాష్ట్రాన్ని బయటపడెయ్యడంతో పాటు యువతను సన్మార్గం వైపు నడిపించగల విప్లవాత్మక నిర?యాలకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి. కేసులలో ఇరుక్కుంటే తమ పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించవు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవు అన్న భయం కల్పించగలిగితే అందరూ దారిలోకి వస్తారు. లేని పక్షంలో జగన్‌రెడ్డి వంటి వారి అండ చూసుకొని ఇంటికో రౌడీ తయారవుతాడు. అదే జరిగితే రాష్ట్రం ఏమవుతుందో ఊహించగలమా?

### అధికారమే ఆయన లక్ష్యం..

రాష్ట్రం పట్ల, సమాజం పట్ల జగన్‌రెడ్డికి ఏ బాధ్యతా ఉండదు. ఆయనకు కావాల్సింది అధికారం మాత్రమే. అధికారం అండతో రాష్ట్ర సంపదను దోచుకొని పొరుగున ఉన్న బెంగళూరు, చెన్నైతో పాటు దుబాయ్‌లో ఆస్తులు సమకూర్చుకోవడమే వారికి కావాల్సింది. ఇందుకోసం ఎంతకైనా తెగిస్తారు. రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో తెలుగుదేశం, వైసీపీలకు చెరో 40 శాతం ఓట్లు ఉన్నాయి. 2019కి పూర్వం చంద్రబాబు ప్రభుత్వంపై ఎంతగా విష ప్రచారం చేసినా, ఎన్ని కులాలను దూరం చేసినా తెలుగుదేశం పార్టీకి 40 శాతం ఓట్లు వచ్చాయి. జగన్‌రెడ్డి పాలన ఎంత అరాచకంగా సాగినా 2024లో ఆయనకు కూడా 40 శాతం ఓట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలో కూటమిలో మనస్పర్థలు స ృష్టించే ప్రయత్నాలను కూడా జగన్‌రెడ్డి చేస్తున్నారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే పరిస్థితులు ఎంత దారుణంగా ఉంటాయో తెలుసు కనుకే ఎవరు ఎన్ని కుట్రలకు పాల్పడినా కూటమి భాగస్వామ్య పక్షాలు అపోహలకు తావు లేకుండా జాగరూకతతో వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ను అభినందించాలి. కింది స్థాయిలో కూటమి కార్యకర్తల మధ్య విభేదాలు ఉన్న మాట వాస్తవం. అయితే అవి రాష్ట్ర స్థాయిలో లేకపోవడం శుభ పరిణామం. మళ్లీ అధికారంలోకి వస్తే తన పరిపాలన ఎలా ఉంటుందో జగన్‌రెడ్డి చెబుతూనే ఉన్నారు. దీంతో సామాన్య ప్రజలతోపాటు కూటమి నాయకులు కూడా వణికిపోతున్నారు. వయసులో ఉన్నప్పుడు తెలిసో తెలియకో తప్పులు చేస్తారని జగన్‌రెడ్డి చెప్పడం ఆయన నైజానికి నిదర్శనం. ఆయన పిల్లలు కూడా చిన్న వయసులోనే ఉన్నారు. అలా అని వారు తప్పు చేస్తే జగన్‌రెడ్డి సహిస్తారా? దళితుల అవసరం తనకు ఉంది కనుక వారు మాత్రమే నేరాలు చేయాలి, శాశ్వతంగా తనపై ఆధారపడాలని జగన్‌రెడ్డి కోరుకుంటున్నారు. అందుకే రాష్ట్రంలో కుల, మతోన్మాదుల సంఖ్య పెరగాలని ఆయన కోరుకుంటున్నారు. ఇందుకోసం ఏం చేయడానికైనా, ఎంతకైనా తెగిస్తారు. జగన్‌రెడ్డి రాజకీయాన్ని విజ్ఞత ఉన్నవాళు సమర్థించరు.

### ఓట్ల కోసం...

గత ఎన్నికల్లో కూటమికి, వైసీపీకి మధ్య ఓట్ల తేడా 16 శాతం ఉండింది. కూటమి అధికారంలో ఉన్నందున ఈ తేడా క్రమంగా తగ్గే అవకాశం ఉంది. జగన్‌రెడ్డి నమ్మకం కూడా అదే. ఏడెనిమిది శాతం ఓట్లు పెంచుకోగలిగితే 2029లో అధికారం తమదేనని వైసీపీ నాయకులు ధీమాగా ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, ఆ తర్వాత కూడా పులివెందుల రాజకీయాల వల్ల పలుమార్లు శాంతిభద్రతలకు విఘాతం కలిగింది. అందుకు కారణమెవరని తెలుసుకొనే తీరిక, ఓపిక ప్రజలకు ఉండవు. అధికారంలో ఉన్న వారినే నిందిస్తారు. ఇప్పుడు మళ్లీ రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే కుట్రలకు తెర లేపే అవకాశం లేకపోలేదు. కుల విద్వేషాలను రగిలించడం వల్ల రాష్ట్రం వల్లకాడు అవుతుంది. అయినా రాష్ట్రం గురించి, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించలేని స్థితికి ప్రజలను తీసుకువెళ్లడమే 'పులివెందుల మోడల్!' జగన్ హయాంలో లిక్కర్ అమ్మకాల్లో ఎంత గోల్‌మాల్ జరిగిందో, అందులో భాగస్వాములైన వారికే కాకుండా ప్రజలందరికీ తెలుసు. ఇప్పుడు ఈ కేసులో సిట్ అధికారులు పలువురిని జైలుకు పంపారు. అయినా, జగన్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వడానికి ఎవరికి వారు భయపడుతున్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి నుంచి ప్రాణహాని ఉంటుందని నిందితులు భయపడటం ఎక్కడైనా విన్నామా? కన్నామా? దటీజ్ జగన్‌రెడ్డి! హత్యలు చేయించడం, ఆ హత్యలు చేసిన వారిని ఆ తర్వాత తుదముట్టించడంలో ఆ కుటుంబం ఆరితేరింది. గతంలో ఏం జరిగిందో తెలుసు కనుకే జగన్‌కు వ్యతిరేకంగా ఒక్కరు కూడా నోరు విప్పలేకపోతున్నారు. వైసీపీ నాయకులలో కూడా ఈ భయం ఉంది. అందుకే ఎవరినైనా పక్కనబెట్టినా జగన్‌కు వ్యతిరేకంగా నోరు విప్పి విమర్శలు చేయలేక పోతున్నారు. ఈ వింత పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే సొంతం. గతంలో అనేక మంది తమ నాయకులతో విభేదించే వారు. ఇలా భయపడిన సంఘటనలు మాత్రం లేవు. నిందితులను మాత్రమే కాకుండా సొంత పార్టీ నాయకులను, చివరకు ప్రజలను కూడా భయపెట్టగలుగుతున్న జగన్‌రెడ్డిని ఎలా అర్థం చేసుకోవాలి? నేరస్తులకు రాజకీయాల్లో చోటు ఉండదని ఒకప్పుడు అనేవాళు. ఇప్పుడు నేరస్తులే రాజకీయాలను శాసిస్తున్నారు. ఇదొక విషాదం!

## మంత్రివర్గంలో మాకు అవకాశం ఇవ్వండి



హైదరాబాద్, జూన్ 7 మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని పలువురు మాదిగ సామాజిక వర్గానికి చెం దిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌ని కోరారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యేలు కొద్దిసేపు ఆయనతో మాట్లాడారు. సీఎం ను కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

## గ్రీన్‌కో ప్రాజెక్టు అద్భుతం

**తెలంగాణలోనూ ఇలాంటి ప్రాజెక్టు ఏర్పాటు చేస్తాం**

**పిన్నాపురం గ్రీన్‌కో పవర్ ప్రాజెక్టు సందర్శనలో డిప్యూటీ సీఎం భట్టి**



అంతర్జాతీయ స్థాయిలోనే గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థ ఏర్పాటు చేసిన ప్రాజెక్టు అదుతేమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణలోనూ ఇటువంటి ప్రాజెక్టే ఏర్పాటు చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా పిన్నాపురంలోని గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ పవర్ సంస్థ యాజమాన్యం ఆహ్వానం మేరకు మల్లు భట్టి విక్రమార్క శనివారం ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భవిష్యత్తు హరిత ఇంధనాని (గ్రీన్ పవర్)దేనన్నారు. గ్రీన్ పవర్ ఉత్పత్తి కోసం తమ ప్రభుత్వం రూ.లక్ష కోట్ల విలువైన అవగాహనా ఒప్పందాలు (ఎంవోయూ) కుదుర్చుకున్నదని, పక్కా ప్రణాళికతో 2030 నాటికి రాష్ట్రంలో 20 వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు సాగుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న వినియోగాన్ని ద ృష్టిలో పెట్టుకుని విద్యుత్ ఉత్పత్తి పెంపునకు గల మార్గాలను అన్వేషిస్తున్నామని చెప్పారు. అందుకే తమ సర్కారు 'నూతన విద్యుత్ విధానం-2025' తెచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తు ఉత్పత్తితోపాటు దాని సరఫరాకు పుష్కలంగా విద్యుత్తు ఉండాలని భట్టి విక్రమార్క చెప్పారు. వస్తు ఉత్పత్తితోపాటు ఉపాధి, రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) పెరుగుతాయన్నారు. కేవలం బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి వ్యయంతోపాటు కాలుష్యం పెరిగిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ పవర్ ఉత్పత్తికి పెరిగిన ప్రాధాన్యానికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి.. ముఖ్యంగా సౌర విద్యుత్ ఉత్పత్తికి గల అన్ని అవకాశాలనూ ఉపయోగించుకుంటామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పర్యటనలో గ్రీన్‌కో ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్, తెలంగాణ ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ క ృష? భాస్కర్, జెన్‌కో సీఎండీ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల ఆల్ పార్టీ మంత్రి

**ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో చేరి మంత్రి అవుతారు**

**ఈటలపై తుమ్మల విమర్శల నేపథ్యంలో కిషన్‌రెడ్డి ఎద్దేవా**

**బనకచర్ల డీపీఆర్‌ను కేంద్రం ఇంకా పరిశీలించలేదని వెల్లడి**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై ఏర్పాటైన విచారణ కమిషన్ ముందు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అబద్ధాలు చెప్పారన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. "తుమ్మల నాగేశ్వర్‌రావు ఆల్ పార్టీ మంత్రి. ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో చేరి ఆయన మంత్రిగా కొనసాగుతారు" అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, టీడీపీ ప్రభుత్వాల్లో కూడా తుమ్మల మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం ఇంకా నిర?యం తీసుకోలేదని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం డీపీఆర్ ఇచ్చిందని తెలిపారు. అయితే, దానిని కేంద్రం ఇంకా పరిశీలించలేదని వెల్లడించారు. డీపీఆర్‌ను అధ్యయనం చేసిన తర్వాతే తుది నిర?యం తీసుకుంటుందన్నారు. గోదావరి జలాల పంపిణీలో తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని, బనకచర్ల ప్రాజెక్టు ఎందుకు నిలిపివేయాలో పూర్తి వివరాలతో కేంద్ర జలవనరుల శాఖకు నివేదించాలని కిషన్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎన్నిక త్వరలోనే ఉంటుందని వెల్లడించారు. కాగా, సింగరేణి సంస్థ ఖర్చులు తగ్గించుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం రూ.42వేల కోట్లు, ఏపీ ప్రభుత్వం రూ.1200కోట్లు బకాయి ఉన్నాయని ఆయన వెల్లడించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com